Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 125

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 02, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కెటిఆర్ కాన్వాయ్‌ను తనిఖీ



3లో..

## మన తలరాతను మార్చేది ఓటు

- మంచి వ్యక్తిని చూసి ఓటేయాలి
- ప్రలోభాలకు లొంగితే నష్టపోయేది మనమే
- బిఆర్ఎస్ మాత్రమే ప్రజలకు మంచి చేసేది
- నిరంతర కరెంట్ ఇస్తున్నది కూడా తెలంగాణలోనే



వివరాలు 2లో..

## కెసిఆర్‌ను దించాలంటే కలసికట్టు పోరాటం

- అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందే
- వివేక వెంకటస్వామి చేరికతలో వెయ్యేనుగుల బలం
- పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్య

వివరాలు 3లో..



## కెసిఆర్ దోచుకున్న డబ్బును కక్కిస్తా

- తెలంగాణలో దొరల రాజ్యాన్ని తరిమేద్దాం
- తెలంగాణకు శనిలా పట్టిన కెసిఆర్
- కల్వకుర్తి సభలో రాహుల్ పిలుపు

వివరాలు 3లో..



## దళితుల సంక్షేమం కోసమే దళితబంధు


- దళితబంధు కోసం దరఖాస్తు పెట్టారా ఏమైనా?
- దేశంలో ఎక్కడైనా దళితబంధు ఇస్తున్నారా?
- బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమం గురించి మాట్లాడే దమ్ముందా
- ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

ఖమ్మం,నవంబర్1 : దళితబంధు పుట్టించిన మొగోడు ఎవరండి ఈ దేశంలో.. కేసీఆర్ అనే టోడు రాకముందు దళిత బంధు ఈ దేశంలో ఉం డేనా..? అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నిం చారు. దళితబంధు పెట్టమని ఎవరన్నా అడి గారా..? ఎవడన్న ఈ మొగోళ్లు ధర్నా చేసిం డ్రా. దరఖాస్తు పెట్టిండ్రా.. మరి ఎవడు పెట్టిం డు. ఎందుకు పెట్టా ము. దయచేసి ఆలోచన చేయాలి అని కేసీఆర్ ప్రజ లకు సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఊరికే అల్లా టప్పాగా ఓట్ల ముందు పెట్టలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. దళితబంధు పెట్టిన ప్పుడు ఎన్నికలు లేవు. నన్ను ఎవరూ అడగ లేదు. అదో పెద్ద విషాదగాథ. మన దేశానికే మాయని మచ్చ. యావత్ భారత సమాజం సిగ్గుతో

## కాంగ్రెస్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి

కల్వకుర్తి,నవంబర్1 : రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ముందుకు సాగుతోంది. అగ్ర నాయకులతో ప్రచారం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై పలు విమర్శలు చేస్తోంది. రెండో విడత బస్సు యాత్రలో భాగంగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. ఇవాళ కల్వకుర్తిలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధికార బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. ఈ పాలమూరు బిడ్డగా అడుగుతున్నానని.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలే ప్రధాన అభ్యర్థులుగా జిల్లాలో 14కు 14 సీట్లు కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. జిల్లా పసిడి పంటల జిల్లాగా అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రాజెక్టులు కట్టి

## ప్రజానాడి






## మూడో జాబితాకు అధిష్ఠానం కసరత్తు



హైదరాబాద్,నవంబర్1 : తెలంగాణ బీజేపీ అభ్యర్థుల మూడో జాబితాపై అధిష్ఠానం కసరత్తు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నివాసంలో తెలంగాణ కోర్ కమిటీ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కిషన్ రెడ్డి, డీకే అరుణ సహా కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రేపు తెలంగాణ బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. ఈరోజు సాయంత్రం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో సీఈసీకి ముందు జేపీ నడ్డాతో కోర్ కమిటీ సభ్యులు మరోసారి భేటీ కానున్నారు. జనసేనకు ఇచ్చే స్థానాలు మినహా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరుగనుంది. అభ్యర్థుల ఎంపికపై కోర్ కమిటీ నివేదికను జేపీ నడ్డాకు కిషన్‌రెడ్డి అందించనున్నారు. రెండు రోజుల తరువాత జనసేనకు ఇచ్చే స్థానాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పొత్తులో భాగంగా జనసేనకు 8 లేదా 9 సీట్లు బీజేపీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ప్రవళిక ఆత్మహత్య కేసులో మరో ట్విస్ట్



హైదరాబాద్,నవంబర్1 : ప్రవళిక ఆత్మహత్య కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. శివరాం రాథోడ్ బెయిల్ రద్దు చేయాలని చిక్కడపల్లి పోలీసులు అప్పీల్ పిటిషన్ వేశారు. ఇప్పటికే ప్రవళిక ఆత్మహత్య కేసులో శివరాం రాథోడ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. పోలీసులు, శివరాం రాథోడ్ వ్యతిరేకంగా సాక్ష్యాలు సమర్పించనందున నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నాంపల్లి కోర్టు బెయిల్ రద్దు చేయ్యాడాన్ని చిక్కడపల్లి పోలీసులు సవాల్ చేశారు. ఇదే కేసు ఇన్‌స్పెక్టర్‌ను సీపీ సందీప్ శాండిల్య సస్పెండ్ చేశారు.

## కాంగ్రెస్‌తో లెఫ్ట్ పార్టీల పొత్తుపై కీలక భేటీ

### పొత్తులపై సుదీర్ఘచర్చ



హైదరాబాద్,నవంబర్1 : కాంగ్రెస్‌తో లెఫ్ట్ పార్టీల పొత్తుపై కీలక భేటీ జరగనుంది. గత కొద్దిరోజులుగా పొత్తుపై సందిగ్ధం కొనసాగుతోంది. కాసేపట్లో వేర్వేరుగా సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. పొత్తు, సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్‌కు సీపీఎం డెడ్ లైన్ విధించింది. కాంగ్రెస్ నుంచి స్పందన లేకపోవటంతో ఒంటరిగా బరిలో ఉండాలని సీపీఎం నిర్ణయించింది. 5 నుంచి 8 స్థానాల్లో బరిలో ఉండాలని భావి స్తోంది. సీపీఐకు కేటాయించిన కొత్తగూడెం స్థానం కూడా ఇచ్చేందుకు కాంగ్రెస్ సుముఖంగా లేదు. కాంగ్రెస్ పొత్తు ధర్మం పాటించడం లేదని కమ్యూనిస్టులు అంటున్నారు. ఈ క్రమంలోనే తీవ్ర అసంతృప్తిలో కమ్యూనిస్టులు ఉన్నారు. కాంగ్రెస్‌తో పొత్తుపై ఉభయ కమ్యూనిస్టులు తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన మాగంటి గోపీనాథ్



హైదరాబాద్,నవంబర్1 : జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరోసారి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్వార్లతో హల్‌చల్ చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎన్నికల ప్రచారంలో తల్వార్లతో కార్యకర్తలు హంగామా సృష్టించారు. ఎర్రగడ్డ ఎన్నికల ప్రచారంలో తల్వార్లతో విన్యాసాలు చేశారు. ఈ విన్యాసాలకు సంబంధించిన వీడియోను స్వయంగా ఎమ్మెల్యే మాగంటి తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తల్వార్లతో పోటీ చేయడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ఈ విన్యాసాలు జరిగే సమయంలో పోలీసులు అక్కడే ఉన్నా అడ్డుకోకపోవడంపై విపక్షాలు మండిపడుతున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఆయుధాలు వాడటం ఏంటని ఈసీకి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు.

## అవకాశం ఇస్తే ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తా : తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం,నవంబర్1 : కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతుగా బుధవారం తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమ కారులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలతోపాటు ఉద్యమ కారులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, డాక్టర్ కేవీ కృష్ణారావు, ఎర్నేని రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమ కారులు తనకు సంఘీభావంగా నిలవడం మీ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించానని, గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా శస్య శ్యామలం చేయడం కోసమే నాడు టీఆర్ఎస్ లో చేరానని, మోసకారి నాటకాల స్వార్ధ పూరిత కేసీఆర్ ప్రభుత్వ వైఖరి నచ్చకే కాంగ్రెస్‌లో చేరానన్నారు. ఉద్యమ కారులకు ఇంటి స్థలాల వాగ్దానం ఆరు గ్యారంటీ పథకాల్లో ఉందన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ఉద్యమ కారులు కథం తొక్కడం సంతోషమని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## హ్యాట్రిక్ కొట్టడం ఖాయం : హరీశ్‌రావు



హైదరాబాద్,నవంబర్1 : ఎల్బీనగర్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నేత ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్, ప్రసన్న లక్ష్మి దంపతులు, ఇతర నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లా డుతూ.. రామ్మోహన్ గౌడ్ ఉద్యమకా రుడని.. తమతో కలిసి పని చేశాడన్నారు. సహచరుడినీ కాపాడుకోవాలి అని వచ్చామని తెలిపారు. కష్టకాలంలో పార్టీ కోసం పని రామ్మోహన్ గౌడ్ పనిచేశారన్నారు. ముక్కు సూటితత్వం ఉన్న మనిషి అని పేర్కొన్నారు. రెండు సార్లు టికెట్ ఇచ్చామని... స్వల్ప మెజార్టీతో ఓడిపోయారని హరీష్ రావు తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు తోడ్పాటును రామ్మోహన్ గౌడ్ అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి టికెట్ ఆశించి భంగపడ్డారని హరీష్ రావు తెలిపారు. రామ్మోహన్ గౌడ్ కు బీఆర్ఎస్ పార్టీ తగిన ప్రాధాన్యమిస్తుందన్నారు. ఆయన వెంట వచ్చే కార్యకర్తలకు సైతం తగిన అవకాశాలు ఉంటాయన్నారు.పార్టీ ప్రతినిధిగా తాను వచ్చానన్నారు. కాంగ్రెస్ గెలిచేది లేదని.. డబ్బాలో రాళ్ళు వేసి కొడుతున్నారన్నారు. అన్ని సర్వేలు బీ ఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్నాయన్నారు. హైకమాండ్ ఢిల్లీలో ఉండే పార్టీ కావాలా? గల్లీలో ప్రజల మధ్య ఉండే పార్టీ కావాలా అని ప్రజలు ఆలోచిస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

# డబుల్ బెడ్రూం నిర్మాణంలో మొదటి స్థానంలో బాన్సువాడ


- నియోజకవర్గంపై పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ
- 11 వేలకు పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు



బాన్సువాడ,నవంబర్1 : బాన్సువాడ నియోజకవర్గం 1952 సంవత్సరంలో ఏర్పాటయ్యింది. ఇప్పటివరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. నియోజకవర్గంలో గట్టి పట్టున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో ఆయనకు ఎదురులేకుండా పోయింది. 2011 నుంచి బాన్సువాడ సెగ్మెంట్‌లో గులాబీ జెండా ఎగురుతున్నది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ శ్రీని వాస్‌రెడ్డి గెలుపొందారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో తనకున్న సాన్నిహిత్యం వల్ల శ్రీనివాసరెడ్డి భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఇక్కడ 11 వేలకు పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయించి నంబర్ వన్ స్థానంలో నిలిపారు. కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరోమారు శ్రీనివాస్‌రెడ్డిని విజయతీరాలకు చేర్చనున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొమ్మిదేండ్లలో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియా ప్రాంతాలకు సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో సిద్ధాపూర్‌లో రూ.200 కోట్ల వ్యయంతో మూడు చెరువులను కలిపి రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రూ.300 కోట్లతో చందూర్, జాకోరా ఎత్తిపోతలను మంజూరు చేసింది. రూ.7 కోట్లతో కల్కి చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చింది. ఈ చెరువు తీరాన రూ.4 కోట్లతో ఆక్సిజన్ పార్కు, చిల్డ్రన్స్ పార్కును నిర్మించింది. బాన్సువాడ ఎడ్యుకేషన్ హబ్‌గా మారింది. ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల ఏర్పాటయ్యింది. ఎమ్మెల్యే పోచారం చొరవతో నర్సింగ్ కాలేజీ, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ, వృత్తి విద్యా కోర్సు కళాశాలలు, మహిళా కళాశాల, పోస్టు మెట్రిక్ వసతి గృహాలు అన్నీ కలిపి సుమారు 30 కళాశాలలు అందుబాటులోకి వచ్చాయి. రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లను మంజూరు చేయించారు. తాజాగా బాన్సువాడ పట్టణంలో రూ. 70 లక్షలతో ఉర్దూ మీడి యం జూనియర్ కళాశాల, రూ. 2.5కోట్లతో జూనియర్ కళాశాల భవనాలను నిర్మించారు. యువత కోసం రూ.2 కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ మినీస్టేడియాన్ని నిర్మించారు. బాన్సువాడ దవాఖానలో వసతులు మెరుగుపరిచారు. దాదాపు రూ.100 కోట్లతో ప్రభుత్వ దవాఖానలను ఆధునీకరించి పేదలకు ఉచితంగా కార్పొరేట్ తరహా వైద్య సేవలందిస్తున్నారు. దీంతో బాన్సువాడలోని ఏరియా దవాఖానకు మూడుసార్లు కాయకల్ప, నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ అవార్డు దక్కింది. రూ. 20కోట్ల నిధులతో మరో వంద పడకల మాతాశిశు దవాఖానను అందుబాటులోకి తెచ్చారు. దవాఖానకు బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ ఇనిషియేటివ్ అవార్డుతో గ్రేడ్-1 సాధించింది. కోటగిరి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని రూ.13 కోట్లతో 50 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేయించారు. పొతంగల్ పీహెచ్‌సీ.. కాయకల్పతోపాటు మరో జాతీయ అవార్డుకు ఎంపికైంది.

# ఆహ్లాదకరంగా హుస్సేన్‌సాగర్

- ఒకప్పుడు మురికి కూపంగా.. నేడు సౌందర్యతీరంగా..
- సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవతో మారిన రూపురేఖలు
- ఒకవైపు డాక్టర్ అంబేద్కర్ విగ్రహం, మరోవైపు సచివాలయంతో ఎంతోశోభ





హైదరాబాద్,నవంబర్1 : చారిత్రక నగరానికి తిలకం పెట్టినట్లుగా ఉండే హుస్సేన్‌సాగర్ ఇప్పుడొక పర్యాటక కేంద్రంగా మారు తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో అడ్డగోలు కబ్జాలు, కంపు కొట్టే దుర్గంధం ఖైరతాబాద్ సిగ్నల్ వరకు వ్యాపించేది. కానీ బీఆర్ఎస్ సర్కార్ దశల వారీ అమలు చేస్తున్న ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో హుస్సేన్‌సాగర్ రూపురేఖలు మారిపోయాయి. గడిచిన మూడేండ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్లను వెచ్చించి చారిత్రక వైభవాన్ని మరింత పెంచుతున్నది. ఓ వైపు పాలరాతి కట్టడాన్ని తలపించే నూతన సచివాలయ భవనం, ఎదురుగా అమరుల స్మారక చిహ్నం, ఆ పక్కనే దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహంతో ట్యాంక్ బండ్ పరిసరాలు అమాంతం మారిపోయాయి. తాజాగా ఏర్పాటు చేసిన లేక్‌వ్యూ పార్క్ హుస్సేన్‌సాగర్ వైపు పర్యాటకులను మరింత ఆకర్షిస్తున్నది. జలాశయం చుట్టూ హైదరాబాద్ మహానగరం సరికొత్త సొబగులతో ముస్తాబవుతున్నది. సచివాలయం ఎదుట నిర్మించిన మ్యూజికల్ ఫౌంటెన్ నగర వాసులతో పాటు ఇతర ప్రాంతాలు, విదేశీ పర్యాటకులకు ఆహ్లాదాన్నిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర పరిపాలనలో నూతన సచివాలయం కీలకంగా మారింది. అలాంటి సచివాలయం పరిపాలనకు కేంద్ర బిందువుగా మారుతున్నది. చుట్టుపక్కల ప్రాంతాలన్నీ కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి. పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా హుస్సేన్‌సాగర్‌ను ఆట విడుపు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. వీకెండ్ వచ్చిందంటే చుట్టూ ఉన్న వివిధ పార్కులను లక్షలాది మంది సందర్శిస్తున్నారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ హెచ్‌ఎండీఏ ఇప్పటికే సుందరీకరణ పనులను పూర్తి చేసింది. చారిత్రాత్మక నేపథ్యం కనిపించేలా ట్యాంక్‌బండ్‌పై పలు భారీ కట్టడాలు చేపట్టారు. లుంబినీ పార్కు, ఎన్‌టీఆర్ గార్డెన్‌లను కలుపుతూ ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు పనులు చేపట్టారు. ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్‌లతో డిజైన్లు రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నారు. తెలంగాణ అమరుల త్యాగానికి ప్రతీకగా నిలిచేలా స్మారక స్థూపాన్ని అత్యంత ఆకర్షణీయంగా నిర్మించారు. ఇప్పటికే ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ గార్డెన్, లుంబినీ పార్కు, పీ.వీ.నరసింహారావు మార్గం (నెక్లెస్ రోడ్), సంజీవయ్య పార్కు, జలవిహార్, పీపీఘాట్, థ్రిల్ సిటీతో ఆ ప్రాంతం రూపురేఖలే మారిపోయాయి. సాగర తీరంలో నిర్మించిన లేక్‌వ్యూ పార్కు ఆ ప్రాంతానికి మరింత వన్నె తీసుకువచ్చింది. లేక్ అందాలన్నీ కనబడే విధంగా లొకేషన్ తీరం, సాగర్ ఒడ్డున కూర్చుని సేద తీరేలా అబ్బురపరిచే ప్రవేశ ద్వారం, పాత్‌వేలు, పిల్లల కోసం ప్లే గ్రౌండ్, అందాలన్నీ ఆస్వాదించేలా అండర్‌పాస్, వాటర్ థీమ్ పార్కు, సాగర్ అలలపై నిలుచున్నట్లు గ్లాసు డెక్, ఫ్లోర్ స్కేప్, ఎలివేటెడ్ వాక్‌వే విత్ అండర్ పాసెస్, పెడస్ట్రియన్ ట్రయల్స్, మూడు మీటర్ల వెడల్పుతో వేవ్ వాక్, ఇన్నోవేటివ్ చిల్డ్రన్ ప్లే ఏరియా ఇలా ఎన్నో ప్రత్యేకతలతో పర్యాటకులకు కనువిందు చేస్తున్నది..

## ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి

(మొదటిపేజీ తరువాయి)

లక్షలాది ఎకరాలకు నీళ్లించిందని తెలిపారు. కేసీఆర్ రూ.లక్ష కోట్లు మింగి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ప్రజలందరికీ కనిపిస్తోందని.. నిన్నమేడిగడ్డ కుంగిందని.. నేడు సుందిళ్ల పగుళ్లు పట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ రావాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే.. తెచ్చానని చెప్పుకునే సీఎం కేసీఆర్?కు తెలంగాణ సమాజం రెండు అవకాశాలు ఇచ్చింది. ఈ రెండు అవకాశాల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్? ఇళ్లు కానీ.. దళితులకు మూడెకరాల భూమి కానీ.. ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం కానీ, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసింది కానీ లేదు. ఈ నిర్వాకం వల్లే పాలమూరు జిల్లాలో ఇప్పటికీ పల్లేర్లు మొలుస్తూనే ఉన్నాయి. వలసలు సాగుతూనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు నిజం కావాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోనే సాధ్యమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో.. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు నీళ్లు, ఉద్యోగాలు, నిధులు ఆగమయ్యాయని, పేదలకు ఇల్లు రాలేదని ధ్వజమెత్తారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరి యాత్రలో భట్టి ప్రసంగించారు. బీసీల జన గణన చేయాలని పార్లమెంట్‌లో మనందరి కోసం రాహుల్ గాంధీ గొంతెత్తి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. తండాల్లో ఉన్న లంబాడీ సోదరీ సోదరులకు రిజర్వేషన్లు కల్పించిన ఇందిరమ్మను గుర్తు చేసుకుని చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంటింటికీ తీసుకువెళ్లి కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# దళితుల సంక్షేమం కోసమే దళితబంధు

(మొదటిపేజీ తరువాయి)

తలదించుకునే పరిస్థితి. 75 ఏండ్ల కింద స్వాతంత్ర్యం వస్తే నాడు దళితుల పరిస్థితి బాగా లేదు. యుగయుగాలు, తరతరాల నుంచి అణిచివేతకు, విక్షకకు గురయ్యారు. ఊరి నుంచి వెలివాడల్లో ఉన్నారు. అంటరాని వారు అని నిందలకు గురయ్యారు. మహాకవి జాషువా బాధపడి గాయపడి కావ్యాలు రాశారు. దళిత జాతి ఎందుకు అలా ఉండాలి. వాళ్లు మనషులు కారా.? మనలాగా పుట్టలేదా..? సాటి మానవులు కారా.? అని కేసీఆర్ నిలదీశారు. ఇవాళ పెదబొబ్బలు పెట్టే మూడు రంగుల జెండాలు, ఎర్రెర్ర జెండాలు, పచ్చ పచ్చ జెండాలు.. ఏం చేశారండీ. ఒక్క సారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలి అని కేసీఆర్ సూచించారు. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్పా వారి గురించి ఆలోచించలేదు. దళితులకు అరచేతికి బెల్లం పెడుతా.. చక్కెర, చాకెట్లు ఇస్తానని చెప్పి అప్పటికప్పుడు ఎన్నికల ముందు మురిపించారు. మోసం చేశారు. దశాబ్దాల తరబడి ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. వాళ్ల నిజమైన శ్రేయస్సు గురించి ఆలోచించలేదు. వాళ్లను మనషులుగా గుర్తించలేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇవాళ ఉత్తర భారతదేశంలో దళితుల మీద రోజు దాడులే అని కేసీఆర్ గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో చాలా భయంకరమైన దాడులు జరుగుతున్నాయి. మహిళల మీద మానభంగాలు జరుగుతున్నాయి. ఏంది ఈ వివక్ష, ఏంది ఈ దురాగతం. ఇది ప్రజాస్వామ్య దేశమా..? అరాచకమా..? దీన్నంతనటిని క్రోడికరించి, ఆలోచించి, ఇవాళ ముఖ్యమంత్రి అయినా తర్వాత కాదు.. నేను సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పిడికెడు మంది కార్యకర్తలతో దళిత చైతన్య జ్యోతి అని పెట్టుకుని కొన్ని కార్యక్రమాలు చేశాం. ఈ రోజు దళితబంధుకు కూడా అదే స్ఫూర్తి అని కేసీఆర్ పేర్కొన్నారు. మొదటి టర్మ్ తర్వాత రెండో టర్మ్‌లోకి వచ్చిన తర్వాత ఆదాయం మెరుగుపడ్డాక.. దళితబంధు అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. మీరందరూ చూస్తున్నారు ప్రభుత్వ వైఖరి. ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టని స్కీంలే చాలా ఉన్నాయి. పది రెట్లు చాలా ఎక్కువ చేశాం. ఎప్పటికప్పుడు ఏది అవసరమో పెట్టుకుంటూ ముందుకు పోయాం. పది ఓట్లు రావాలి.. ఈ ఎన్నిక గడవాలి.. ఈ పూట గడవాలి.. అనే కిరికిరి రాజకీయాలు చేయలేదు. ఎందుకంటే మేం తెలంగాణ తెచ్చినవాళ్లం. మాకు బాధ్యత ఉంది. నూటికి నూరు శాతం బాగు చేయాలని. చిల్లర రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా బ్రహ్మాండంగా బాగు చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాం. దళిత ఓట్ల కోసం చిల్లర రాజకీయలు చేసే వాళ్లం అయితే.. మొదటి టర్మ్ ఎండింగ్‌లో, సెకండ్ టర్మ్ ప్రారంభంలో పెట్టేవాళ్లం. మురిపించేవాళ్లం అయితే సెకండ్ టర్మ్ ఆటోమేటిక్‌గా, స్వాభావికంగా గెలిచిన తర్వాత దళిత వర్గాల గురించి ఏదైనా మొదలుపెట్టాలని దళితబంధు మొదలుపెట్టామని కేసీఆర్ స్పష్టం చేశారు. సత్తుపల్లి చైతన్యం ఉన్నటువంటి ప్రాంతం అని కేసీఆర్ ప్రశంసించారు. ఆలోచన శక్తి ఉన్న ప్రజలు. మీతో ఒకటే మాట మనవి చేస్తున్నా.. ఎన్నికలు వస్తాయి, పోతాయి. పుయ్య మల్లయ్య గెలుస్తునే ఉంటరు. అది పెద్ద విషయం కానే కాదు. ఎవరు కాదన్నా అవున్నన్నా ఎవరో ఒకరు గెలుస్తరు. ఆలోచన చేయాలి. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులను కూడా చూడాలి. వారి చరిత్ర తెలుసుకోవాలి. వీరిని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుంది. వీరి వెనుకాల ఉన్న పార్టీ చరిత్ర, దృక్పథం ప్రజల గురించి ఏం ఆలోచిస్తుందో తెలుసుకోవాలి. ఎవరో చెప్పారని ఓటు వేయడం కాదు. కులం వాడు నిలబడ్డాడని ఓటు వేయకూడదు. సొంత విచక్షణతో నిజనిజాల గురించి నిలబడి ఆలోచించి ఓటు వేయరో అప్పటి వరకు ప్రజాస్వామ్య పరిణితి రాదు. అలా ఆలోచించి ఓటు వేసిన దేశాల్లో బ్రహ్మాండమైన ఫలితాలు వస్తున్నాయి. ఆ చైతన్యం మన దేశంలో కూడా రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

## ఇది ఢిల్లీ దొరలకు గల్లీ ప్రజలకు మధ్య పోరాటం

తెలం గాణ మట్టిబిడ్డ కేసీఆర్ ఉండగా.. రాహుల్, డీకే శివకుమార్ తమకెందుకంటూ ధ్వజమె త్తారు. రాష్ట్రంలో హనుమంతుడి గుడిలేని ఊరు లేదు.. కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని తెలిపారు. కులాలు, మతాలకు అతీ తం గా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అంటూ ఆనందం వ్యక్తం చేశారు. తెల్ల కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ కేసీఆర్ బీమా .. ప్రతి ఇంటికీ ధీమా పథకం అందిస్తామని మాటి చ్చారు. అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్నబియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిని అభివృద్ధి చేసేందుకే కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారని తెలిపారు. అందుకే నవంబరు 9న కేసీఆర్ నామినేషన్ వేస్తారని.. ఆరోజు అందరూ రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు కామారెడ్డి నియోజకవర్గం గురించే చర్చ జరుగుతోందని మంత్రి కేటీఆర్ తెలి పారు. కేసీఆర్ ఎందుకు అక్కడి నుంచే పోటీ చేస్తున్నారని జోరుగా చర్చలు సాగుతు న్నాయని చెప్పారు.

# బిఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

### ఎర్రబెల్లి సమక్షంలో పలువురు చేరిక

జనగామ,నవంబర్1 : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌కు జై కొడుతున్నారు. తాజాగా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామం గుట్ట కింది తండాకి చెందిన బంజారా నాయకులు10 మంది, లక్ష్మినారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సమ్మన్న, సోమయ్య, యాదగిరి తదితరులు, తొర్రూరు మండలం కంఠయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, తొర్రూర్ మున్సిపాలిటీ ఐదవ వార్డ్ దుబ్బ తండాకి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం పని చేయాలని కోరారు. ఎన్నికల తర్వాత వారి వారి గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి చేరిన ముద్దగోని రాంమోహన్‌గౌడ్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. తిరిగి గులాబీ గూటికి చేరుకున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు రామ్మోహన్ గౌడ్ బీఆర్ఎస్‌లోనే ఉండేవారు. అయితే ఆయనకు టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ, కాంగ్రెస్ పార్టీ కూడా ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు.రామ్మోహన్‌గౌడ్,ఆయనభార్య, కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్నలకు గులాబీ కండువా కప్పి మంత్రి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు. రామ్మోహన్ గౌడ్?తో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. 'రామ్మోహన్ గౌడ్ ఉద్యమకారుడు. మాతో కలిసి పని చేశాడు. సహచరుడిని కాపాడుకోవాలని ఇక్క డకు వచ్చాను. మన ఇంటి సమస్య మనం పరిష్కరించుకుం దాం. కాంగ్రెస్ గెలిచేది లేదు. డబ్బాలో రాళ్ళు వేసి కొడుతు న్నారు. అన్ని సర్వేలు బీఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్నాయి. హైకమాండ్ ఢిల్లీలో ఉండే పార్టీ కావాలా, గల్లీలో ప్రజల మధ్య ఉండే పార్టీ కావాలా ప్రజలు ఆలోచిస్తున్నారు' అని మంత్రి అన్నారు.



# కెటిఆర్ కాన్వాయ్‌ను తనిఖీ



మెదక్,నవంబర్1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌ని పోలీసులు బుధవారం తనిఖీ చేశారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి హైదరాబాద్ నుంచి కామారెడ్డి వెళ్తున్నారు. ఈ క్రమంలో మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద మంత్రి వాహనాన్ని ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు మంత్రి కేటీఆర్ పూర్తిగా సహకరించారు. మంత్రి వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. తనిఖీకి సహకరించిన మంత్రికి పోలీసులు ధన్యవాదాలు తెలిపారు. తనిఖీ అనంతరం కేటీఆర్ కామారెడ్డి బయలుదేరారు.

# బిజెపికి వరుస షాకులు

## వివేక్ బాటలో రాకేశ్ రెడ్డి..పార్టీకి రాజీనామా చేసిన అధికార ప్రతినిధి

వరంగల్,నవంబర్1 : తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి. బిజెపికి వరుస షాకులు తగులుతున్నాయి. పార్టీ టికెట్ దక్కకపోవడంతో కీలక నేతలు వేరే పార్టీలోకి వెళ్తున్నారు. బీజేపీకి బుధవారం రెండు షాకులు తగిలాయి. మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి రాజీనామా బీజేపీకి రాజీనా చేయడం తెలిసిందే. కొన్ని గంటల్లోనే మరో నేత పార్టీకి గుడ్ బై చెప్పారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న రాకేష్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేశారు. వరంగల్ పశ్చిమ టిక్కెట్ దక్కపోవడంతో రాకేష్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉదయంమాజీఎంపీవివేక్ వెంకటస్వామి బీజేపీకి రాజీనామా చేశారు. ఆయనతోపాటు కుమారుడు వంశీ కూడా బీజేపీకి గుడ్ బై చేశారు. గంటల వ్యవధిలోనే ఇద్దరూ కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఫోన్‌లో మంతనాలు జరిపిన వివేక్.. రాహుల్ సమక్షంలోకాంగ్రెస్‌లో చేరారు. నోవాటెల్ హోటల్‌లో బస చేసిన రాహుల్ గాం ధీని కలుసుకున్నారు.ఆయనతోపాటు తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. మరోనేత రాకేశ్ కూడా తప్పుకోవడంతో బిజెపి శిబిరంలో నిరాశ నెలకొంటోంది.

# కెసిఆర్‌ను గద్దె దించాలంటే కలసికట్టు పోరాటం

## అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందే

## వివేక వెంకటస్వామి చేరికతలో వెయ్యేనుగుల బలం

## పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్య



హైదరాబాద్,నవంబర్1 : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలంటే అంతా కలిసికట్టుగా పనిచేయాలని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అవినీతి, కుటుంబ పాలనకు తెలంగాణలో తెరదించాలని అన్నారు. ఇది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరిన వివేక్ వెంకటస్వామిని కూడా ఇదే కోరడం జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబంతో వివేక్‌కు ఎంతో అనుబంధం ఉందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నోవోటెల్ హోటల్ వద్ద మీడియాతో మాట్లాడుతూ వివేక్‌తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ) ఫోన్‌లో మాట్లాడి కాంగ్రెస్‌లో చేరాలని కోరారని, ఆయన కోరిక మేరకు రాహుల్ సమక్షంలో పార్టీలో చేరారన్నారు. వివేక్ తిరిగి కాంగ్రెస్‌లో చేరడమంటే ఆయన సొంత కుటుంబంలో చేరినట్లేనని, ఆయన్ను కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నానని రేవంత్ అన్నారు. వివేక్ చేరిక కాంగ్రెస్‌కు వెయ్యేనుగుల బలాన్ని చేకూర్చిందన్నారు. కీలక సందర్భంలో ఆయన కాంగ్రెస్‌లో చేరడంతో తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ రావాలనే ప్రజల ఆకాంక్షకు వివేక్ చేరిక బలాన్నిస్తుందని రేవంత్ వ్యాఖ్యానించారు. కాగా ఎన్నికల సమయంలో బీజేపీకి వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీజేపీకి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వివేక్‌తో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే ఫోన్ చేసి మాట్లాడారు. 'తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మీలాంటి వాళ్లు కాంగ్రెస్‌లోకి రావాలని కోరారు' ఖర్గే ఆహ్వానం మేరకు ఇవాళ నోవాటెల్‌లో రాహుల్ గాంధీని కలిసి పార్టీలో చేరారు.

# తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

## కెసిఆర్‌ను బంగాళాఖాతంలోకి విసరడం ఖాయం

## బిఆర్ఎస్ అవినీతిని గుర్తించిన ప్రజలు: ఈటెల

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా డికె అరుణ



హైదరాబాద్,నవంబర్1 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుసుందని పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు.వచ్చేది బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఒకరిద్దరు ఏదో మాట్లాడినా బిజెపి విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. ఈ ఎన్నికలతో కెసిఆర్ ఖేల్ ఖతం అన్నారు. బుధవారం నాడు బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...'ఒకరిద్దరు నేతలు మారుతూ ఉండొచ్చు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావొద్దు అని ప్రజలు ఫిక్స్ అయ్యారు. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలపడం ఖాయం. కాంగ్రెస్ గత చరిత్ర తెలంగాణ ప్రజల కళ్ల ముందు కనిపిస్తోంది. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి పలుకుబడి, విశ్వాసం లేదు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసినా, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినా ఒకటే అని ప్రజలు గ్రహించారు. అందుకే ప్రజలు బీజేపీ పార్టీని గెలిపించాలి అన్న భావన ప్రజల్లో ఏర్పడిందని ఈటల రాజేందర్ తెలిపారు. ఇదిలావుంటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఉంటున్నారు. ఈ మేరకు తన నిర్ణయాన్ని పార్టీ హైకమాండ్ తెలిపినట్లు సమాచారం. బుధవారం నాడు బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో అరుణ మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణలో బీజేపీ పార్టీ వైపు పెరుగుతున్న ఆదరణను చూసి, కాంగ్రెస్ పార్టీని పైకి లేపేలా ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని నమ్మొద్దు. బలహీన వర్గాల నుంచి బీజేపీ పార్టీ సీఎంను చేస్తుంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు బీజేపీ పార్టీతోనే నెరవేరుతాయని ప్రజలు భావిస్తున్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్ర ఆర్థిక స్థితి, ప్రజల జీవన స్థితి మెరుగు పడుతుంది. కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇస్తూ తెలంగాణను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ పాలన జనం ఆల్రెడీ చూశారు. ఒకసారి బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. విలువలతో కూడిన రాజకీయం బీజేపీ పార్టీ చేస్తుంది. ఇదివరకు రాజగోపాల్‌రెడ్డి బీజేపీలో చేరినప్పుడు కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేరారు. అసెంబ్లీలో పోటీ చేయనని నేను గతంలోనే అధిష్ఠానానికి చెప్పాను. బీసీ సీఎం నినాదం నేపథ్యంలో నా గద్వాల స్థానం నుంచి బీసీ అభ్యర్థిని నిలబెడుతున్నాం అని డీకే అరుణ తెలిపారు.

# సెన్సేషన్ కోసమే ఎంపిపై కత్తిదాడి

(మొదటిపేజీ తరువాయి)

సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతానికి నిందితుడు రాజు ఎవరి సహకారం తీసుకోలేదు, అతనొక్కడే ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేశారు. నిందితుడు సెన్సేషనల్ క్రియేట్ చేయడానికే దాడి చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని సీపీ శ్వేత తెలిపారు.

# కెసిఆర్ మీద పోటీ అంటే పోచమ్మ ముందే పోట్టేలును కట్టేసినట్టే

## మంత్రి కెటిఆర్



కామారెడ్డి,నవంబర్1 : ముఖ్యమంత్రి కేసీఆర్ కొడంగల్‌కు రాకపోతే తానే కామారెడ్డిలో కేసీఆర్‌పై పోటీ చేసి ఓడిస్తనని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చురకలు వేశారు. కేసీఆర్‌ను సవాల్ చేసుడంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలును కట్టేసినట్టే అని రేవంత్‌ను హెచ్చరించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్నూరులో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సభలో బుధవారం మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఉద్యమ సమయంలో తెలంగాణ బిడ్డలపై తుపాకీ ఎక్కుపెట్టిన రైఫిల్ రెడ్డి కేసీఆర్‌ను ఓడిస్తడట కామారెడ్డిల. కేసీఆర్ ఆగస్టు 21వ తేదీన కామారెడ్డిలో పోటీ చేస్తనని ప్రకటించినప్పటి నుంచి ప్రతిపక్షాలకు ఫ్యూజ్‌లు ఎగిరిపోయినయ్. అందుకే ఏదోదో మాట్లాడుతున్నరు. కేసీఆర్ ఏదో చెడగొడుతందుకు వస్తున్నడని దుష్ప్రచారం చేస్తున్నరు. వాస్తవానికి సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసమే కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నడు. నవంబర్ 9 తారీఖు నాడు కేసీఆర్ నామినేషన్ వేస్తుండ్రు. ఆ రోజు ఇంటికి ఒక్కరు చొప్పున కేసీఆర్ సభకు తరలిరావాలి' అని పిలుపునిచ్చారు. 'కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు వస్తడంటరు. అట్లనే ఇప్పుడు కామారెడ్డికి కేసీఆర్ వస్తున్నరు. కామారెడ్డిలో షబ్బీర్ అలీ ఇప్పటికే గంపన్న చేతిలో ఓడిపోయిండు. ఇప్పుడు కేసీఆర్ పోటీకి వస్తుండంటే ఆయన పోటీకి భయపడుతుండు. బీజేపీ ఆయన కూడా కేసీఆర్ మీద పోటీ అంటే వెనుకముందు అయితున్నడు. ఎన్నికల్లో ఎవని ప్రలోభాలకు లొంగొద్దు. బీజేపోడు ఇచ్చే పిప్పర్ మెంట్లకు, బిస్కెట్లకు ఆశపడొద్దు. కేసీఆర్‌ను గెలిపించుకుని ధమ్ బిర్యానీ తినాలి. కాంగ్రెసోడు, బీజేపోడు ఓటు కోసం ఏమిచ్చినా తీసుకోండ్రి. బీజేపోళ్లు సలాకా ఇచ్చినా తీసుకోండ్రి, సిమెంటు ఇచ్చినా తీసుకోండ్రి. ఎందుకంటే అవన్నీ మనల్ని ముంచి ఎత్తుకెళ్లిన గుజరాత్ దొంగ పైసలు. ఎవరేమిచ్చినా తీసుకుని ఓటు మాత్రం కేసీఆర్‌కే గుద్దండ్రి. మోసాన్ని మోసంతోటే జయించాలి. ముల్లుముల్లుతోటే తియ్యాలి' అని మంత్రి కేటీఆర్ హితవు పలికారు.

# మన తలరాతను మార్చేది ఓటు

## ఇల్లందు సభలో సిఎం కెసిఆర్ పిలుపు



ఖమ్మం,నవంబర్1 : ఎన్నికల్లో ఓటును అలవోకగా వేయొద్దు.. మీ తలరాత మార్చేది.. భవిష్యత్‌ను తీర్చిదిద్దేది మీ ఓటే అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఒక ఒరవడిలో కొట్టుకు పోకుండా, పైసలకు, ప్రలోభాలకు ఓటు వేయొద్దు. మీరు ఆలోచించి చైతన్యంతో నిజమేదో ఆలోచించి ఓటు వేయాలి. ఎన్నికల్లో ప్రజలు గెలిచే స్థితి రానంత వరకు ఈ దేశం ఇలానే ఉంటదని కేసీఆర్ అన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇల్లందు చాలా ఉద్యమాలు జరిగిన ప్రాంతం.. చాలా చైతన్యం ఉండే ప్రాంతం.. పోరాటాల పురిటిగడ్డ అని కేసీఆర్ పేర్కొన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. బీఆర్ఎస్ తరపున హరిప్రియ ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ తరపున ఎవరో ఒకరు నిలబడుతారు. నవంబర్ 30న ఎన్నికలు జరిగేది ఖాయం.. డిసెంబర్ 3న ఎవరో ఒకరు గెలిచేది ఖాయం. స్వాతంత్య్రం వచ్చి 75 ఏండ్లు గడుస్తుంది. రాజకీయ పరిణితి, ప్రజాస్వామి పరిణితి రావాల్సిన అసవరం ఉంది. ఇది గంభీరమైన సమస్య. మీ శక్తి లేకపోతే మేం చేసేది ఏం లేదు..మీలో ఒకడిగా, కొట్లాడి తెలంగాణ తెచ్చిన వ్యక్తిగా చెబుతున్నాను.. అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ ఏదీ..? చరిత్ర ఏందీ..? దృక్పథం ఏంది..? ప్రజల గురించి ఏం ఆలోచిస్తుంది ఆ పార్టీ అని తెలుసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఎమ్మెల్యేల ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడతుంది. మంచి ప్రభుత్వం గెలిస్తే మంచి పనులు జరుగుతాయి. చెడు ప్రభుత్వం గెలిస్తే చెడ్డ పనులు జరుగుతాయి. కాంగ్రెస్, టీడీపీ పాలన చరిత్ర మీకు తెలుసు. అందరి చరిత్రలు మీ చేతిలో ఉన్నాయి. వ్యవహారశైలి, నడకలు, వారు అవలంభించిన పద్దతులు మీ ముందున్నాయి. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు. స్థిరంగా ఆలోచించాలి. ఏం చేస్తే లాభం జరుగుతదో ఆ దారి పట్టాలి. అదే ప్రజాస్వామ్యానికి దారి. ఓటును అలవోకగా వేయొద్దు. తమాషా కోసం వేయొద్దు. కారణం ఏందంటే ఈ దేశంలో ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటు. మీ తలరాత మార్చేది.. భవిష్యత్‌ను తీర్చిదిద్దేది మీ ఓటే. హైదరాబాద్‌లో మేం పని చేస్తున్నామంటే అది మీరు ధారపోసిన శక్తే. మీ శక్తి లేకపోతే మేం చేసేది ఏం లేదు. ఓటు వేసే ముందు నిజమైన పంథా ఎంచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. అందుకే మన అమూల్యమైన ఓటు సన్నాసికి వేస్తున్నామా..? సరైన వ్యక్తికి వేస్తున్నామా..? అని ఆలోచన చేయకపోతే మనమే ఓడిపోతాం అని కేసీఆర్ అన్నారు. మన బతుకులను ఎవరు మార్చలేరు. ఈ విషయాలను మీరు ఆలోచన చేయాలి. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు జరిగాయి మీకు తెలుసు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది పది.. చేసింది వంద. దళితబంధు పెట్టమని ఎవరూ చెప్పలేదు. ఇంటింటికి మంచినీళ్లు ఇస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పలేదు. రైతుబంధు, రైతుబీమా కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదు.. కానీ చేసుకుంటూ పోయాం అని కేసీఆర్ పేర్కొన్నారు.ఇల్లందులో చాలా ఉద్యమాలు జరిగాయి.. పోరాటాల పురిటిగడ్డ ఇదని సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో 24 గంటల కరెంట్ ఇచ్చే ఒకే రాష్ట్రం తెలంగాణ. మేనిఫెస్టోలో మేము పెట్టింది పది.. కానీ అమలు చేసింది వంద. దళితబంధు, రైతుబంధు మేనిఫెస్టోలో పెట్టలేదు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోటార్లకు మీటర్లు పెట్టమంటున్నారు.. మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని చెప్పాం. రూ.25 వేల కోట్లు నష్టమొచ్చినా భరిస్తామని చెప్పాం. ఏ ప్రభుత్వంలో ఎవరికి న్యాయం జరిగిందనేది ఆలోచించాలి. కొంతమందికి డబ్బులు వచ్చాక అహంకారం పెరిగింది. అసెంబ్లీ తొక్కనీయమని ప్రతిజ్ఞ చేస్తున్నారు. అసెంబ్లీకి పంపించేది మీరా... వాళ్లా?. రైతుబంధు దుబారా అంటున్నారు.. రైతుబంధు ఉండాలా వద్దా? రాష్ట్రంలో 24 గంటల కరెంట్... కావాలా.. వద్దా? ధరణి పోర్టల్‌తో మన భూములు భద్రంగా ఉన్నాయి. గిరిజనులకు పెద్ద ఎత్తున పోడుభూముల పట్టాలు ఇచ్చాం. ఒక్క ఇల్లందులోనే 48 వేల ఎకరాలకు పట్టాలు అందించాం అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఏపీ వాళ్లు చీకట్లో ఉన్నారు.. మన దగ్గర వెలుగు ఉందని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఏపీ, తెలంగాణ రోడ్లను పరిశీలించాలి. డబుల్ రోడ్ వస్తే మనది.. సింగిల్ రోడ్ వస్తే వాళ్లది. దళితుల శ్రేయస్సు గురించి ఎవరూ ఆలోచించలేదు. ఎందుకీ వివక్ష.. ఎందుకు వాళ్లపై దాడులు?. హుజూరాబాద్‌లో 100శాతం దళితబంధు అమలు చేశాం. ఆరునూరైనా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచేది.. బీఆర్ఎస్ పార్టీయే. ఖమ్మం జిల్లాకు చెందిన నేత అహంకారంతో మాట్లాడుతున్నారు. మేనిఫెస్టోలో కూడా పెట్టని ఎన్నో పథకాలు అమలు చేశాం. తెలంగాణ ఇస్తే.. ఎలా బతుకుతారని ఏపీ నేతలు మాట్లాడారు. తెలంగాణ కటిక చీకటి అవుతుందని ఆనాటి సీఎం కిరణ్ అన్నారని సీఎం కేసీఆర్ అన్నారు.

# కెసిఆర్ దోచుకున్న డబ్బును కక్కిస్తా

## కల్వకుర్తి సభలో రాహుల్ పిలుపు

మహబూబ్‌నగర్,నవంబర్1 : బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి దోచుకున్న డబ్బులను కక్కించాలని రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. తెలంగాణకు కేసీఆర్ రాజులాగా వ్యవహరిస్తున్నారని, దొరల తెలంగాణకు ప్రజలకు మధ్య ఈ ఎన్నికలు యుద్ధమని అన్నారు. కేసీఆర్ లూటీ చేసిన డబ్బుల్ని మీ అకౌంట్లలో వేసేలా ప్రయత్నం చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో విజయభేరి యాత్ర పేరుతో తెలంగాణ కాంగ్రెస్ సభ నిర్వహించింది. ఈ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీపై ఆరోపణలు చేశారు. 'నాకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని కూడా గుంజుకున్నారు. దాంతో నేను ఆ ఇంటిని సంతోషంగా ఇచ్చేశా. మొత్తం దేశం, తెలంగాణ అంతా నా ఇల్లు. అవసరమైతే కోట్లాది మంది ప్రజలు అక్కున చేర్చుకుంటారు. బీజేపీకి ఎవరైతే వ్యతిరేకంగా ఉంటారో వారిపైన ఈడీ, సీబీఐ కేసులు ఉంటాయి. కానీ, బీఆర్ఎస్ పైన ఇలాంటివేమీ ఉండవు. బీజేపీ పెద్దలు తెలంగాణకు వచ్చి ఓబీసీ వ్యక్తిని సీఎంగా చేస్తానంటారు. ఇక్కడ వారికి రెండు శాతం ఓట్లు వస్తే సీఎంని ఎలా చేస్తారు. వీళ్ల తీరు ఎలా ఉందంటే.. అమెరికా అధ్యక్షుడిగా ఓబీసీ వ్యక్తిని మోదీ అమెరికా వెళ్లి చెప్పినట్లుందన్నారు. మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, ఉత్తర్ ప్రదేశ్ ఎక్కడైనా కాంగ్రెస్ పోటీ చేస్తే, అక్కడ ఎంఐఎం అభ్యర్థులు ప్రత్యక్షం అవుతారు. వాళ్లంతా అక్కడ బీజేపీ అభ్యర్థులకు సాయపడడానికి వస్తారు. ఈ ఎంఐఎం వాళ్లకు డబ్బులు కూడాబీజేపీనే ఇస్తుంది. అందుకే ఎంఐఎం - బీజేపీ - బీఆర్ఎస్ పార్టీలు ఒకటే శక్తి. తెలంగాణలో బీజేపీ టైర్లు పంచర్ చేసినట్లుగానే కేంద్రంలో కూడా బీజేపీ టైర్లు పంచర్ చేస్తాము. ఇక్కడ తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ గఢ్‌లో కూడా గెలవబోతున్నాం. తర్వాత కేంద్రంలోనూ గెలుస్తాం. అందరం కష్టపడి ఇక్కడ బీఆర్ఎస్‌ను ఓడిద్దాం. జనరల్ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం అని రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు.ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణకు అకస్మాత్తుగా రావడం హాట్ టాపిక్‌గా మారింది. అసలు రాహుల్ రాకపై ఎందుకో గానీ కాంగ్రెస్ నేతలు గోప్యత పాటిస్తున్నారు. రాహుల్ ఎక్కడికీ వెళ్లడం లేదంటూనే ఆయన కోసం కాంగ్రెస్ నేతలు కాన్వాయ్ సిద్ధం చేస్తున్నారు. గంట పాటు రాహుల్ బయటకు వెళ్లేలా కాంగ్రెస్ నేతలు ఎ÷-లాన్ చేస్తున్నారు. అయితే ఆయన ఎక్కడకు వెళుతున్నారనేది మాత్రం బయటకు తెలియనివ్వడం లేదు. రాహుల్ ఈ సడెన్ విజిట్‌పై ఉత్కంఠ చోటు చేసుకుంది. రాహుల్ విజిట్‌పై పోలీసులు సైతం ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకూ రాహుల్ రాకపై కనీసం పోలీసులకు సైతం సమాచారం లేకపోవడం గమనార్హం. కాగా.. రాహుల్ గాంధీ బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బస్సు యాత్ర చేపట్టారు. మధ్యాహ్నం కల్వకుర్తి, జడ్చర్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కల్వకుర్తిలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం నాలుగు గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో కార్నర్ మీటింగ్ చేపట్టారు. సాయంత్రం ఐదు గంటలకు రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్‌లో రైల్వే స్టేషన్ నుంచి బస్ స్టేషన్ కూడలి వరకు పాదయాత్ర చేస్తారు.మరోవైపు.. పార్టీ నేతలతో పలు అంశాలపై ఇప్పటికే నోవాటెల్‌లో చర్చలు జరిపారు. పెండింగ్ సీట్లపై టీపీసీసీ నేతలతో నిశితంగా చర్చించారు. ముఖ్యంగా కమ్యూనిస్టుల సీట్లపై ఇప్పటికే దాదాపు క్లారిటీ వచ్చినట్లుగా తెలుస్తోంది.ఈ సమావేశం తర్వాత.. సీనియర్ నేత వివేక్ వెంకటస్వామికి కండువా కప్పిన రాహుల్.. కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఫేమస్ అయ్యేందుకే ఎంపీపై కత్తితో దాడి

## ఘటనతో నిందితుడిని ఎవరి సహకారం లేదు

## ప్రాథమిక నిర్ధారణలో తేలిందని సిద్దిపేట సీపీ శ్వేత వెల్లడి

సిద్దిపేట,నవంబర్1 : రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన మెదక్? ఎంపీ కొత్త ప్రభాకర్?రెడ్డిపై కత్తి దాడి ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు రాజును పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. ఏదైనా సంచలన ఘటన చేసి తాను అందరి దృష్టిలో పడాలనే ఉద్దేశంతో ఈ ఘతుకానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడని సిద్దిపేట సీపీ శ్వేత వెల్లడించారు. . దుబ్బాక బీఆర్?ఎస్? అభ్యర్థి కొత్త ప్రభాకర్?రెడ్డిపై దాడి చేసిన నిందితుడు రాజును పోలీసులు గజ్వేల్ జ్యుడీషియల్ న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు నిందితుడిని చర్లపల్లి జైలుకు తరలించారు. ఎంపీ కొత్త ప్రభాకర్?రెడ్డిపై కత్తి దాడి కేసు వివరాలను.. సిద్దిపేట సీపీ శ్వేత వివరించారు. అక్టోబర్ 30న మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన రాజు.. ఎంపీని కలవడానికి వచ్చి చేతులు కలపబోయి కత్తితో హత్యాయత్నానికి ప్రయత్నించాడని పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆగ్రహంతో నిందితుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రథమ చికిత్స అందించినట్లు తెలిపారు.ఈ రోజు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్? అయిన అనంతరం విచారించగా.. ఏదైనా సంచలనమైన సంఘటన చేసి తాను అందరి దృష్టిలో పడాలని ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. వారం రోజుల క్రితం బహిరంగ మార్కెట్?లో కత్తి కొనుగోలు చేశాడని..ఎంపీపై దాడి చేయడానికి ఐందే ప్రణాళిక వేసుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తి పలు యూట్యూబ్? న్యూస్? ఛానెళ్లలో రిపోర్టర్?గా పని చేస్తున్నాడని.. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని విచారణలో తేలిందన్నారు.ఇంతవరకు ఇతనిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. నిందితుడు రాజును అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్?కు పంపించడం జరిగిందన్నారు. ఈ ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోందని చెప్పారు. ఎంపీపై దాడి చేయడానికి ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా..? లేదా దాడికి ఎవరైనా ప్రోత్సహించారా..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. సమగ్ర దర్యాపు జరిపి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# తెలంగాణను అప్పలకుప్పగా మార్చిన కెసిఆర్

- బిజెపిలో చేరిన బోథ్ ఎమ్మెల్యే బాపూరావు
- అధికార పార్టీపై వ్యతిరేకత ఉందన్న కిషన్ రెడ్డి
- 3నుంచి ప్రచారం ఉధృతం చేస్తామని ప్రకటన

న్యూఢిల్లీ,నవంబర్1 : కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఆయనను సాదరంగా బీజేపీలోకి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అనేక రకాల అవినీతి ఆరోపణలు ఉన్న వారికి, మాఫియా వ్యవస్థలను పెంచి పోషిస్తున్న వారికి కేసీఆర్ టికెట్స్ ఇచ్చారని విమర్శించారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా, నిజాయితీగా పనిచేస్తున్న గిరిజన బిడ్డలకు టికెట్లు ఇవ్వలేదన్నారు. బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం ఉందని, మిగతా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికార పార్టీపై పూర్తి వ్యతిరేకత ఉందని కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని నవంబర్ 3 నుంచి ఉధృతం చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. అధికారమే లక్ష్యంగా ఎన్నికలకు పూర్తిగా సమాయత్తం అవుతామన్నారు. అలాగే కర్ణాటకలో మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ గురించి అక్కడి రైతులు స్వయంగా తెలంగాణకు వచ్చి చెబుతున్నారని అన్నారు. ఐదు నెలల్లో కర్ణాటకలో 'తెలంగాణ ఎలక్షన్ టాక్స్' పేరుతో కాంగ్రెస్ వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. కర్ణాటక ప్రజలు నేరుగా తెలంగాణకు వచ్చి అక్కడ జరుగుతున్న పాలన గురించి చెబుతున్నారని అన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ కుట్రలకు తెరతీస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. చెన్నై సహా వివిధ మార్గాల ద్వారా తెలంగాణకు పెద్ద ఎత్తున డబ్బులు తరలిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో కర్ణాటకను ఎలా దోపిడీ చేస్తుందో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని విమర్శించారు. ఇలాంటి స్థితిలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే బీజేపీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో బీజేపీ అతిపెద్ద పార్టీ అని కిషన్ రెడ్డి అన్నారు. ఎవరైనా పార్టీ వీడి వెళ్తే వచ్చే నష్టం లేదని అభిప్రాయపడ్డారు. బీజేపీ దేశం కోసం పనిచేస్తుందని, కేడర్ ఆధారిత పార్టీ బీజేపీ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎవరైనా వెళ్తే తాము ఏమీ చేయలేమని చెప్పారు. జనసేనతో సీట్ల సర్దుబాటుపై అధిష్టానంతో చర్చ జరుగుతోందన్నారు. మానిఫెస్టో మీద చర్చ జరుగుతోందని, మార్పులు, చేర్పులు జరుగుతున్నాయని చెప్పారు. ఆదిలాబాద్ వంటి వెనుకబడిన జిల్లాలో ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. ముగ్గురు ట్రైబల్ ఎమ్మెల్యేలకు కేసీఆర్ టికెట్లు ఇవ్వలేదన్నారు. కనీసం కలిసేందుకు ప్రయత్నించినా సరే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. ప్రధాని మోదీ పని తీరు చూశానని, అది నచ్చి బీజేపీలో చేరినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కలిసి పనిచేసిన ఈటల రాజేందర్ సహా బీజేపీలో ఉన్న నేతలందరి సాయంతో బీజేపీ విజయానికి పనిచేస్తానని అన్నారు.సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం కేటాయించి కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలకు గౌరవం ఇస్తోందని అన్నారు. కేడర్ తనతోనే ఉందని, బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావును గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నానని, ఇస్తారని భావిస్తున్నట్లు చెప్పారు.



# చంద్రబాబు వ్యవహారంలో లబ్ది పొందేదెవరు..!

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 53 రోజులకు ఎట్టకేలకు ఆరోగ్య కారణాలపై బెయిల్ దక్కించుకుని జైలు నుంచి బయటకు వచ్చారు. ఆయన అరెస్ట్‌తో వైసిపి లాభపడిందా.. నష్టపోయిందా అన్న చర్చ ఇప్పుడు మొదలయ్యింది. ఇందులో వైసిపి లబ్దిపొందిందా..లేక టిడిపి తనకు అనుకూలంగా మార్చు కుందా అన్న చర్చ కూడా సాగుతోంది. మొత్తంగా ఇప్పుడు బాబు అరెస్ట్..విడుదల తదనంతర పరిణామాలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తప్పకుండా ప్రభావితం చేయబోతున్నాయనడంలో సందేహం లేదు. అది ఎవరికి ఎంతమేర నష్టం చేస్తుందా..లేక లభం చేస్తుందా అన్నది భవిష్యత్ నిర్ణయిస్తుంది. 53 రోజుల కిందట రాజకీయ పర్యటనలో ఉన్న ఆయనను నంద్యాలలో అరెస్టు చేసి విజయవాడకు తరలించడంతో మొదలైన డ్రామా దాదాపు ఇన్ని రోజులకు ఓ కొలిక్కి వచ్చింది. అయితే ముందున్నది ముసళ్ల పండగ అని వైసిపి నేతలు అప్పుడే వ్యాఖ్యానాలు చేస్తున్నారు. కానీ చంద్రబాబును అరెస్ట్ చేసిన తర్వాత రాజకీయం భిన్నంగా మారింది. ఇది టీడీపీకి మేలు చేసిందనేది ఎక్కువ మంది భావన ఏర్పడింది. కేసు ఏదైనా చంద్రబాబుకు మాత్రం జైలుజీవితం తప్పలేదు. సుదీర్ఘకాలం జైలులో ఉండక తప్పలేదు. రాజకీయంగా ఈ విషయంలో వైసిపి పైచేయి సాధించిందని ఆ పారటీ నేతలు భావిస్తున్నారు. అయితే రాజకీయంగా చంద్రబాబుకు కలసి వచ్చిందని టిడిపి నేతలు భావిస్తున్నారు. మొత్తంగా చంద్రబాబు అరెస్ట్ తదనంతర పరిణమాలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడే చెప్పలేం. ఎందుకంటే ఇప్పట్లో ఈ కేసుల గోల ఇప్పుడే తెగేలా లేదు. స్కిల్ డెలవప్‌మెంట్ ప్రాజెక్టు అవినీతి కేసు కోర్టులో నిలుస్తుందా లేదా అన్నది మున్ముందు చూస్తాం. ఇకపోతే రాజకీయంగా ఎవరికి ఎంత లాభం అన్నది కూడా ఎన్నికల్లో తేలనుంది. అన్నింటికి మించి తెలంగాణలో టిడిప పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. ఈ కారణంగా పార్టీ అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు. తెలంగాణలో పోటీ చేయాలని భావించిన తరుణంలో ఇలాంటి నిర్ణయం కాసానికి రుచించకపోవచ్చు. ఇకపోతే టిడిపి పోటీ చేయకపోవడం అన్నది తమకు అనుకూలం కాగలదని, సెటిలర్ల ఓట్లు తమకే పడతాయిన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు భావిస్తు న్నాయి. అయితే ఇక్కడి టిడిపి అనుయాయులు కావచ్చు..అభిమానులు కావచ్చు ఎవరికి ఓటేస్తారన్నది చూడాలి. చంద్రబాబుపై ఏసీబీ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకూ క్వాష్, బెయిల్ పిటిషన్లపై విచారణలు జరుగుతున్నాయి.మధ్యంతర బెయిల్ పిటిషన్ పై తీర్పు రావడంతో బయటకు వచ్చారు. ఇప్పుడు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రావాల్సి ఉంది. ఇదంతా న్యాయపరమైన పక్రియ. ఈ వ్యవహారం లో చంద్రబాబు రాజకీయంగా కార్నర్ అయ్యారా లేకపోతే మరింత బలపడ్డారా అన్నది రాజకీయ వర్గాలకు అంతు చిక్కని విషయంగా మారింది. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుండి ప్రపంచంలో తెలుగు వారు ఉన్న ప్రతి దేశంలోనూ ఆయనకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు, చెన్నైల్లోనూ ప్రదర్శనలు జరిగాయి. అమెరికా తదితర ప్రాంతాల్లోనూ మద్దతుగా ఆందోళనలకు దిగారు. యాభై రెండు రోజుల పాటు వీటిని కొనసాగిస్తూనే ఉన్నారు. చివరికి తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత కూడా గచ్చిబౌలి స్టేడియంలో సీబీఎన్ గ్రాటిట్యూడ్ కాన్సర్ట్ నిర్వహించారు. స్టేడియం హౌస్ ఫుల్ అయిపోయింది. ఇలా ఏ కార్యక్రమం నిర్వహించినా చంద్రబాబుకు మద్దతుగా.. సంఘిభావం భారీగా ఉండేలా చూసుకున్నారు. రోజులు గడుస్తున్నా.. ఆ ప్రదర్శనలు కొనసాగాయి. నిజానికి చంద్రబాబు సైబరాబాద్ ను నిర్మించానని పదే పదే చెప్పుకునేవారు. కానీ ఆయన జైల్లో ఉండటం వల్ల .. ఇలాంటి ప్రచారం ఐటీ ఉద్యోగులు చేశారు. చంద్రబాబు చేసిన మంచి పనులన్నీ ప్రజలకు తెలిసేలా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. చివరికి గచ్చిబౌలిలో జరిగిన సీబీఎన్ గ్రాటిడ్యూడ్ సభ కూడా.. చంద్రబాబు హయాంలో నిర్మించిన స్టేడియంలోనే జరిగింది. ఇలా ప్రతి అంశం .. చంద్రబాబు దూర దృష్టి వల్లనే తెలుగు రాష్ట్రాల్లో సంపద సృష్టి జరిగిందని.. కొత్త తరానికి కూడా తెలిసేలా చేయగలిగారన్న అభిప్రాయం వినిపిస్తోంది. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు సీఎంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణ లో ఆయన అధికారంలో లేక ఇరవై ఏళ్లు అయినా చంద్రబాబు ముద్ర కనిపించేలా చేసుకోగలిగారు. ఇదే విషయాన్ని బలంగా యువ ఓటర్ల దృష్టిలోకి తీసుకెళ్లగలిగారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు 73 ఏళ్ల చంద్రబాబును ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయనను జైల్లోనే ఉంచి.. ఎన్నికలకు వెళ్లాలనుకున్నారని టీడీపీ విస్తృత ప్రచారం చేసింది. చంద్రబాబు సతీమణి నిజం గెలవాలి పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. నారా లోకేష్ చంద్రబాబు అరెస్టుతో ఆగిన భవిష్యత్‌కు గ్యారంటీని ప్రారంభించాలనుకున్నారు. ఈ మధ్య కాలంలో వైసీపీ మంత్రులు చేసిన వివాదాస్పద ప్రకటనలు, చంద్రబాబు మరణం, భువనేశ్వరి అరెస్టు అంటూ చేసిన ప్రకటనలను ప్రజల్లోకి తీసుకెళ్లి సానుభూతిని పెంచుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ఓ రేంజ్ లో ట్రెండింగ్ చేశారు. భారీ ర్యాలీకి ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే సీఐడీ వెంటనే కోర్టుకు వెళ్లి ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఆదేశాలు తీసుకు వచ్చింది. కేసు గురంచి మీడియాతో మాట్లాడకుండా ఆదేశాలు తెచ్చుకున్నారు. అయితే ఉండవల్లి నివాసానికి వెళ్లే ప్రతీ చోటా.. ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడి స్వాగతం పలికారు. దీంతో చంద్రబాబు కాన్వాయ్ చాలా నెమ్మదిగా సాగింది. ప్రజా స్పందన చూసి టీడీపీ నేతలు సంతోషపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ వల్ల టీడీపీకి మేలే జరిగిందని టీడీపీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నాయి. మరో నాలుగు నెలల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తున్న సమయంలో టీడీపీకి మరింత మేలు చేసేలా పరిస్థితులు ఉన్నాయని భావిస్తున్నారు. చంద్రబాబును అరెస్టు చేయకపోతే.. ఇప్పుడున్న పరిస్థితులు ఖచ్చితంగా ఉండేవి కావన్న వాదనా ఉంది. లోకేష్ పాదయాత్ర చేసేవారు.

# మారిషస్ లో తెలుగు ప్రజల ప్రవాసం

## నవంబర్ 2...మారిషస్ లో భారతీయుల రాక దినోత్సవం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

మారిషస్ ద్వీపంలో భారతీయ కార్మికుల రాకను గుర్తు చేసు కోవడానికి మారిషస్ నవంబర్ నెల 2వ రోజును భారతీయ రాక దినోత్సవంగా జరుపుకుంటుంది.

1834లో ప్రైవేట్ ఇంపోర్టేషన్ స్కీమ్ క్రింద భారతీయులు మారిషస్ కు జీవనోపాధి కోసం వలసకార్మికులుగా వెళ్లడం ప్రారంభించారు. అదే సంవత్సరం ఆగస్టు నెలలో బొంబాయి నుండి సారాలో 39 మంది ఉచిత కూలీలతో కూడిన బ్యాచ్ కాలనీకి చేరుకుంది. ఈ కార్మికులు నవంబర్ 2, 1834 ఆదివారం నాడు కాలనీకి చేరుకున్నారు.వారి ల్యాండింగ్ కు నవంబర్ 3 సోమవారం నాడు అనుమతి లభించింది. మరుసటి రోజు వారు మారిషస్ గడ్డపై అడుగు పెట్టారు. అక్కడ వారు 'ఆంటోయినెట్' షుగర్ ఎస్టేట్లో పనికి వెళ్లారు. వీరికి నెలవారీ జీతం ఐదు రూపాయలు కాగా ఆరు నెలల జీతం అడ్వాన్స్ పొందారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో - మారిషియన్లు అని పిలుస్తారు.






భారతీయ ఆగమన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మారిషస్ పోస్ట్ 1978లో 1.50 మారిషస్ రూపాయల విలువ కలిగిన స్టాంపును విడుదల చేసింది. ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్ పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలు గా కలిగి ఉంది. 1630 - 1710 డచ్ కాలనీగా 1715 - 1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూయిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది.రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 - 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో కోరంగి పికెట్ అనబడే 231 టన్నుల బరువు నాలుగైదు తెర చాపలు గల బార్క్ అనే మాదిరి ఓడ రెండు సార్లు ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మందిని మారిషస్ దీవికి చేర్చింది. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మోత్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతు న్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి.మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగు భాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవ తరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుండటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్య లో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వ భాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చు కోవడంతో పాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం. మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్య పఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు.

మారిషస్ దీవిలో తెలుగు భాషోన్న తికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు" పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబం ధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియాశీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవుదినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.

ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వర్తించాలి

## తెలంగాణ తొలితరం నవలా సాహిత్యకారుడు

## నిజమైన ప్రజల మనిషి.. వట్టికోట ఆళ్వారు స్వామి

నల్గొండ,నవంబర్1 : వట్టి కోట ఆళ్వారు స్వామి..నిజమైన ప్రజల మనిషి..తన జీవితాన్ని తెలంగాణ ప్రజల కోసం అంకితం ఇచ్చిన అచ్చ తెలంగాణ మట్టిబిడ్డ..వట్టికోట ఆళ్వారుస్వామి.. వారి జయంతి నేడు. పౌరుషాల గడ్డ, ఉద్యమాల ఖిల్లా నల్గొండ జిల్లాలోని నకిరేకల్ సమీపంలోని చెరువు మాదారం గ్రామంలో 1.11.1915, సంప్రదాయ శ్రీవైష్ణవ కుటుంబంలో శ్రీమాన్ రామచంద్రాచార్యులు, సింహాదమ్మ దంపతులకు జన్మించారు. వట్టికోట బాల్యమంతా ఒడిదుడుకులతోనే సాగింది. చిన్ననాడే తండ్రిని కోల్పోయిన ఆయన ఉపాధ్యాయుడైన సీతారామారావుకి వంట చేస్తూ జీవనం సాగించేవారు. సూర్యాపేట గ్రంథాలయంలో పుస్తకాలు చదువుకుంటూ ప్రపంచాన్ని తెల్సుకున్నారు. ఇలా చిన్ననాటి నుండే పుస్తకాలపై మక్కువ చూపించే ఆళ్వారు స్వామి అనతి కాలంలోనే హిందీ, ఉర్దూ, తెలుగు భాషలపై పట్టు సాధించారు.వట్టికోట ఆళ్వారు స్వామి జీవించడానికి అనేక పనులు చేశారు. ఇళ్లల్లో వంటలు చేస్తూ పూట గడిపేవారు. విజయవాడలో ఓ హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తూ బతికేవారు. తిరిగి హైదరాబాద్ వచ్చి సురవరం స్థాపించిన గోల్కొండ పత్రికలో 1936-37 వరకూ ప్రూఫ్ రీడర్‌గా, తెలుగుతల్లి పత్రికా నిర్వాహకుడిగా ప్రజా సాహిత్య ప్రచురుణకర్తగానే కాకుండా మీజాన్ పత్రికలో కూడా తన ప్రస్థానం ప్రారంభించారు. 1938లో దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి సుమారు 35 పుస్తకాలను ప్రచురించారు.నిజాం రాజ్యంలో నిర్బంధకాండను అక్షరబద్ధం చేస్తూ 'ప్రజల మనిషి' అనే నవలను రాశారు. ఆ నవలలోని కంఠీరవం పాత్ర వట్టికోట జీవితాన్ని స్ఫురణకు తెస్తుంది. తొలి తెలంగాణ నవల 'ప్రజల మనిషి'. ఈనవలకు పూర్వం కొన్ని నవలలు పుట్టాయి.కానీ ప్రజల మనిషి నవలను చాలా వరకు తెలంగాణలో మొదటి నవలగా తీసుకుంటారు.1948లో అరెస్టయిన ఆళ్వారు స్వామి దాశరథి వెంట 3నెలల జైలు జీవితాన్ని గడిపారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# ప్రాణాలు తీసిన స్వార్థం



పిల్లలూ, అమ్మ మీకు తినటానికి ఏమైనా పెట్టినప్పుడు మీరు మీ అక్క చెల్లెళ్ళతోనూ, అన్నదమ్ములతోను, స్కూల్లో అయితే స్నేహితులతోనూ పంచుకు తింటారు కదా. అమ్మ చెప్తుంది కూడా షేర్ చేసుకోమని. అది చాలా మంచి పద్ధతి. దానివల్ల కలసి మెలసి వుండటం అలవాటవుతుంది. అలా షేర్ చేసుకోవటం ఇష్టంలేని ఒక పిట్ట, కనబడ్డ ఆహారమంతా తనే తినాలనే స్వార్థంతో తన ప్రాణాలే పోగొట్టుకుంది. ఆ కథ చెప్పనా!? అనగనగనగా ఒక దట్టమైన అడవి. అడవి అంటే బోలెడు జంతువులూ, పక్షుల్లూ వుంటాయికదా. ఆ అడవిలో కూడా బోలెడు జంతువులూ, పక్షులూ నివసిస్తూ వుండేవి. ఈ మధ్య మనుష్యులు చెట్లు, అడవుల ప్రాధాన్యతని గుర్తిం చకుండా చెట్లనన్నింటినీ కొట్టేసి, చెరువులను పూడ్చేసి వాళ్ళు వుండటానికి ఇళ్ళు కట్టుకుంటున్నారు. కానీ దానివల్ల పర్యావరణానికి తీవ్ర ప్రమాదం .. బాధ పడేది ఎవరు? .. ప్రాణులు .. జంతువులూ, పక్షులే కాదు .. వాళ్లకన్నా ఎక్కువగా మనుష్యులకే హాని. ఈ సంగతి మీకూ తెలుసు కదా. అందుకే మీరు మొక్కలు బాగా పెంచుతున్నారు కదా. మీరు పెద్దవాళ్ళయ్యేసరికి అవన్నీ పెద్ద చెట్లవుతాయి. ఇప్పు డు కథలోకి వద్దాము.అలా చెట్లన్నీ కొట్టేయటంతో ఆ సంవత్సరం ఎండలు విపరీతంగా వుండి ఏ ప్రాణులూ తట్టుకోలేక పోతున్నాయి. ఆ అడవిలో వుండే చాలా జంతువులు అప్పటికే వేరే అడవులకి పారిపోయాయి. పక్షులు .. వాటికి మనుష్యులుతో అలవాటే కదా..అందుకని ఆహారం తేలికగా దొరుకుతుంది కదా కొన్నాళ్ళు చూద్దాములే అని ఆగాయి. కానీ కొన్నాళ్ళయ్యేసరికి అవి కూడా ఎండ వేడిని తట్టుకోలేక అంతా కలిసి వేరే అడవికి వెళ్ళాయి.అడవయితే మారాయి గానీ, అంతా కొత్త ప్రదేశం. ఆహారం ఎక్కడ దొరుకుతుందో తెలియక కొంత ఇబ్బంది పడుతున్నాయి అన్ని పక్షులూ. వెతికీ వెతికీ విసిగిపోతున్నాయి. కొన్నయితే అర్ధాకలితో కూడా వుంటున్నాయి. కానీ ఒక చిన్న పిట్ట మాత్రం చాలా సంతోషంగా వుంది. అది వచ్చే దోవలో కొన్ని ధాన్యపు బస్తాలు తీసుకెళున్న బళ్ళని చూసింది. అవి ఒక రైస్ మిల్లు దగ్గర ఆగి వున్నాయి. అక్కడ ఆ బస్తాలు దించటం, బియ్యం బస్తాలు ఎక్కించటం జరుగుతూ వుండటంతో కింద ధాన్యం, బియ్యం చాలా రాలి వున్నాయి. అది ఎవరికీ చెప్పకుండా అక్కడికి వెళ్ళి పొట్టనిండా ఆహారం తిని వచ్చేది. తోటి పక్షులకి ఈ సంగతి చెప్పలేదు ఆ పిట్ట. చెబితే అన్నీ ఆశగా ఆహారం కోసం వచ్చి గడబిడ చెయ్యచ్చు, అక్కడివారు అన్నిటినీ తోలెయ్యచ్చు, దానికన్నా తను ఒక్కతే వెళ్ళి కావాల్సినన్ని గింజలు తిని వద్దాము, మిగతావారికి ఈ ఆడవిలో ఆహారం దొరుకుతుందిలే అనుకుంది. అలాగే ఒక్కతీ వెళ్ళింది, కడుపునిండా తినివచ్చింది. ఇది ఒక్కటే పిట్ట అవ టంవల్ల అక్కడివారు కూడా పట్టించుకోలేదు.

రెండో రోజు కూడా ఆ చిన్న పిట్ట అలాగే అన్ని పక్షులూ ఆహారంకోసం వెళ్ళిపోయాక ఈ చిన్న పిట్ట ఒక్కతీ వెళ్ళింది రైస్ మిల్లు దగ్గరకి ఆహారానికి. అంత ఆహారం ఎదురుకుండా వుండేసరికి మైమరచి చుట్టుపక్కల ఏమి జరుగుతోందో కూడా చూసుకోకుండా ఆహారం తినసాగింది. ఎవరికీ చెప్పకుండా రావటంవల్ల ఆ ఆహారం అంతా తనకొక్కదానికే దక్కిందని సంతోషంగా పొట్టనిండి పోయినా ఇంకా తిన సాగింది. దాని దురదృష్టం. పైనుంచి ఒక డేగ చూసింది దానిని. ఆ డేగకి చాలా సంతోషం వేసింది మంచి ఆహారం దొరికింది అని సంతోషంగా కిందకి దూసుకు వచ్చి ఆ చిన్న పిట్టని లటుక్కున తన కాళ్ళతో తన్నుకెళ్ళిపోయి తినేసింది. చూశారా పిల్లలూ, ఆ పిట్ట ఆహారం అంతా తనకొక్కదానికే కావాలని స్వార్థంగా ఆలోచించటంవల్లే, అది ప్రాణాలు పోగొట్టుకుంది. అదే అన్ని పక్షులతో కలసి వుంటే ఒక దానికొకటి హెచ్చరించుకుని జాగ్రత్త పడేవి కదా.

# కొందరికి ఈ ఎన్నికలు ప్రత్యేకం

- **మరోమారు గెలుపుకోసం పలువురి యత్నం**
- **సీనియర్లు పలువురు అదృష్టం కోసం పోరాటం**

హైదరాబాద్,నవంబర్1 : తెలంగాణలో కొందరు నేతలు ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. పలువురు సీనియర్లు ఆయా నియోజకవర్గాల్లో వరుసగా గెలుస్తూ ప్రజల్లో పట్టు సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక పవనాలు వీచినా వారిని విజయాలే వరించాయి. రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టాలని రాజకీయ నేతలందరికీ ఉంటుంది. కొందరు నేతలు ఉమ్మడి ఏపీ, తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేకముద్ర వేసుకున్నారు. పార్టీలు మారినా, నియోజకవర్గాలు మారినా వారిని విజయాలే వరిస్తున్నాయి. ప్రతికూల రాజకీయ పరిస్థితులకు ఎదురొడ్డి ప్రజల నాడిని పట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఎదురులేదని నిరూపించుకుంటున్నారు. మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, అక్బరుద్దన్ ఓవైసీ గ్రేటర్ రాజకీయాల్లో వీరంతా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఏటికి ఎదురీదిన వారిలో శ్రీధర్ బాబు ముందు వరుసలో ఉంటారు. 1999 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ గాలి వీచింది. మంథనిలో మాత్రం శ్రీధర్ బాబు గెలుపొందారు. మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆరోసారి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు. 1999, 2004, 2009, 2018 వరుస ఎన్నికల్లో గెలుపొందారు. ఒక్క 2014లో మాత్రమే శ్రీధర్ బాబు ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు చేతిలో పరాజయం పొందారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో పుట్ట మధుపై శ్రీధర్ బాబు గెలుపొందారు. 2009 లో గెలిచిన శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా పనిచేశారు. స్పీకర్ పదవికే వన్నె తెచ్చారు శ్రీపాదరావు. అలాగే తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి...ఇప్పటికే నాలుగుసార్లు విజయం సాధించారు. మొదటి సారి 2000 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో...చేవెళ్ల నుంచి పోటీ చేసి తొలిసారి గెలుపొందారు. ఆ తర్వాత 2004లోనూ అక్కడి నుంచే విజయం సాధించారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధప్రదేశ్ కు తొలి మహిళా హోం శాఖ మంత్రిగా పని చేశారు. అంతకు ముందు ఆమె భర్త ఇంద్రారెడ్డి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హోంశాఖ మంత్రిగా పని చేశారు. భార్యాభర్తలు ఇద్దరూ హోంమత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు వేర్వేరు పార్టీల నుంచి గెలుపొందారు. 2009లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి...కాంగ్రెస్ తరపున గెలుపొందారు. వైఎస్ కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో పోటీ దూరంగా ఉన్న ఆమె...2018లో గెలుపొందిన తర్వాత గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే...ఐదోసారి గెలుచినట్లవుతుంది. మల్కాజ్‌గిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు... ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. నాలుగోసారి అదృష్టం పరీక్షించుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని రామాయంపేట నుంచి 2008 ఉప ఎన్నికల్లో మొదటిసారి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో తెలుగుదేశం అభ్యర్థిగా మెదక్ స్థానం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2017లో ఎమ్మెల్యే కోటా నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2018లో మల్కాజిగిరి నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఇప్పటికే మూడుసార్లు గెలుపొందారు టి.ప్రకాశ్‌గౌడ్. 2009, 2014లో తెలుగుదేశం పార్టీ తరపున విజయం సాధించిన ప్రకాశ్‌గౌడ్...రాష్ట్ర విభజన తర్వాత బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 2018లో రాజేంద్రనగర్ నుంచి గెలుపొంది హ్యాట్రిక్ కొట్టారు. 2023లోనూ బరిలోకి దిగారు. పార్టీలు మారినా వరుస ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ కొట్టారు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి. నాలుగోసారి గులాబీ పార్టీ తరుపున పోటీ చేస్తున్నారు. 2009లో తెలుగుదేశం పార్టీ నుంచి మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2014లోనూ అదే పార్టీ నుంచి గెలుపొందారు. రాష్ట్ర విభజనతో బీఆర్ఎస్‌లో చేరారు. గత శాసనసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు.

# జగిత్యాల పట్టణాభివృద్ధికి బాటలు వేశాను

## కాలేజ్ గ్రౌండ్‌లో వాకింగ్ చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రచారం



**జగిత్యాల నవంబర్ 01 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణాభివృద్ధికి బాటలు వేసింది తానేనని, నాలుగు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉండి సేవలు అందిస్తున్నానని జగిత్యాల కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని మిని స్టేడియం లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వాకింగ్ చేస్తూ, విశ్రాంత ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, మహిళలను ఓటు అభ్యర్థించారు. కాంగ్రెసు పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 'ప్రజాగర్జన సభ' ను విజయవంతం చేయాలి

## పేట భాస్కర్ పిలుపు



**కోరుట్ల నవంబర్ 01 (ప్రజామంటలు):** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ బహుజన వర్గాల హక్కుల సాధనకై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 4న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన ప్రజాగర్జన బహిరంగ సభను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పేట భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల లోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ.... సకలజనులు కలిసి సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అందవల్సిన సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు అందడం లేవని, రాజ్యాధికారంలో వాటా ఇంకా కొన్ని కులాలకు అందని ద్రాక్షలా మారిందని వాటి హక్కుల సాధనకై ఐక్య ఉద్యమాలే శరణ్యమన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న శక్తులను ఎదుర్కొనేందుకే ఈ బహిరంగ సభ అని పేట భాస్కర్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**కథలాపూర్ నవంబర్ 01 (ప్రజామంటలు):** కథలాపూర్ మండలం భూషణ్ రావు పెట్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాల ఆకర్షితులై రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సమక్షంలో భూషణ్ రావు పెట్ గ్రామానికి చెందిన శాలివాహన (రజక),కుమ్మరి కుల సంఘ సభ్యులు, గుండ్ల (బెస్త) కుల సంఘ సభ్యులు మరియు లంబడి సంఘ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అనంతరం కుల సంఘ సభ్యులు అందరూ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి చేయడం కోసం మరియు వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహారావు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని లోక బాపురెడ్డి సమక్షంలో కుల సంఘ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వారి వెంట భూషణ్ రావు పెట్ గ్రామ ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, మండల రైతు సమితి సభ్యులు బద్ధం మహేందర్, కుల సంఘ సభ్యులు తదితరులున్నారు.

# ఎన్నికల విధులు ఉద్యోగులు నిర్భయంగా నిర్వర్తించాలి





## జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష

**జగిత్యాల 01 (ప్రజామంటలు):** ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మాడల్ కోడ్, ఎఫ్ఎస్,టి ఎస్ఎస్ టి, వివిటి, వివిస్టి సహాయ ఖర్చుల టీమ్‌లకు శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు ఎన్నికల కమీషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. నిర్ణీత సమయానికి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఆయా టీమ్‌లకు పలుమార్లు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ తరగతుల సమయంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక టీమ్ అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ అంశాన్ని వీడియో గ్రఫీ చేయాలని, నగదు, మద్యం రవాణా జరుగుతున్న దృష్ట్యా బార్డర్ చెక్ పోస్టుల వద్ద వాహనాల కదలికలను పరిశీలించి తనిఖీలు నిర్వహించాలన్నారు. అనధికారికంగా 50 వేల నగదు కన్న ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని, ఆధారాలు లేని నగదు10 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఇన్ కం టాక్స్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. తనిఖీల్లో భాగంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలన్నారు.

నిఘాను పటిష్టపరచాలని తెలిపారు. సి విజిల్ యాప్ ను ప్రతీ ఒక్కరు డౌన్ లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షలు మించకూడదని, ఎక్కువ ఖర్చు అయిన యెడల డిస్ క్వాలిఫై అవుతారని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎక్స్పెండిచర్ టీమ్ లు మూడు సార్లు తనిఖీ చేయాలని తెలిపారు. ప్రతీ అభ్యర్థికి షాడో రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖర్చు చేసే మెటీరియల్ కు సంబంధించి ప్రతీ ఒక్క ఐటంకు రేటు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫిక్స్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, సోషల్ మీడియా, లోకల్ ఛానల్ వంటి వాటిలో ప్రచారం, ప్రింటింగ్ నిర్వహించే ముందు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని తెలిపారు. వివిధ పార్టీల వారు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని, వాటిపై ప్రింటర్, పబ్లిషర్, ప్రతుల సంఖ్య వంటివి ప్రచురించడం లేదని దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిట్ అధికారిణి స్వప్న మాట్లాడుతూ, నివేదికలు సక్రమంగా ప్రతీ టీమ్ నిర్వహించే విధంగా చూడాలని, రోజువారీ ఖర్చుల నివేదికలు క్రోడీకరించి పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమీషన్ కు సమర్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, మాస్టర్ శిక్షకులు తిరుపతి, సుధీర్, డిప్యూటీ సిఈఒ రఘువరన్, జిల్లా ఆడిట్ అధికారిణి సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, వివిధ టీమ్ ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేట మండలంలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసాం

## ఎన్నికల తర్వాత ప్రారంభిస్తాం

## హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ నవంబర్ 01 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం లోని నందారం, కపూర్ నాయక్ తండా, అనుబంధ తండాలు తుక్కి తండా, పూసలతండా, పోతారం(జె), అనుబంధ గ్రామం తురకవాని కుంట, ధర్మారం, మసిరెడ్డి తండా, మల్చేరు తండా, రేగొండ, గోవర్ధనగిరి, బోడిగపల్లి గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సుస్థిరతకు చిరునామా అని గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలోనే నెం.1 స్థానంలో నిలబెట్టారని, నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత మాది అని ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దని గతంలో 60 ఏళ్లు వాళ్లు పాలించి వెలగపెట్టిందేమీ లేదని, ఇప్పుడు దేశంలో ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల ప్రజలు కన్నీరు కారుస్తున్నారని ఆయా రాష్ట్రాలలో అభివృద్ధి చేయని కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. దేశంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల అభివృద్ధి నివేదికలను ప్రజలకు అందించి 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు చదివి వినిపించారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి తలమాణికమైన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేశామని ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.



# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్

**నవంబర్ 01 (ప్రజామంటలు):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



**కోరుట్ల నవంబర్ 01 (ప్రజామంటలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుట్ల పర్యటన సందర్భంగా సభా స్థలి హెలిప్యాడ్ విఐపి పార్కింగ్ ట్రాఫిక్ రూట్లు సభాస్థలికి వచ్చి వెళ్లే దారులు, జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీతిసింగ్ పరిశీలించారు. బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. డీఎస్పీ రవీంద్ర రెడ్డి, సిఐ లక్ష్మి నారాయణా ఎస్.ఐ. లు కిరణ్ కుమార్ చిరంజీవి పాల్గొన్నారు.

# మ్యాజిక్ షో

## విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి పునాది విద్యార్థి దశ

## భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకుడు ఉప్పులేటి నరేష్



**గొల్లపల్లి నవంబర్ 01 (ప్రజామంటలు):** విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి పునాది విద్యార్థి దశ అని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. గొల్లపెల్లి మండల కేంద్రంలో చిల్వకోడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వేముల లక్ష్మీబాయి అధ్యక్షతన మహిళల రక్షణ–మూఢనమ్మకాలు నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని. విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దయ్యాలు, భూతాలు, మంత్రాలు బూటకమని, సైన్స్‌ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని విద్యార్థి దశలోని సేవ దృక్పథకం పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఏకేవీఆర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ జయంతి వేడుకలు

## జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు



**భీమదేవరపల్లి నవంబర్ 01 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ ఏ కె వి ఆర్ జూనియర్ డిగ్రీ కళాశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి అధ్యాపక బృందం, విద్యార్థుల తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రన్ ఫర్ యూనిట్ 2 కే రన్ నిర్వహించారు. జాతీయ ఐక్యత దివాస్, పటేల్ గొప్పతనం గురించి విద్యార్థులకు ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ వివరించారు. అనంతరం విద్యార్థులు అందరితో జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బీర్పూర్ మండల గ్రామాల బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం





**బీర్ పూర్ నవంబర్ 01 (ప్రజామంటలు):** మండలంలోని అన్ని గ్రామాల భూత్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం లో భాగంగా తుంగురు గ్రామం లో పాల్గొని కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహాలపై,మేనిఫెస్టో అంశాల ప్రచారం పై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత, మాజీ మంత్రి రాజేశం గౌడ్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రామ్ చందర్ రావు, జిల్లా రైతు బందు సమితి కన్వీనర్ కొలుముల రమణ, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సర్పంచులు ఘోరం మహిపాల్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ 'విశ్వరూపం'ను విజయవంతం చేయండి

## మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జే.పీ. లత పిలుపు



**భీమదేవరపల్లి నవంబర్ 01 (ప్రజామంటలు):** నవంబర్ 18 న, ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం హైదరాబాదులో జరగనున్న విశ్వరూప మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జే.పీ. లత మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం చేకూరాలంటే వర్గీకరణ ఏకైక సాధనమన్నారు. వర్గీకరణ కోసం మంద కృష్ణన్న అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశం కోసం ఈ నెల 8న, మందకృష్ణ మాదిగ హుస్నాబాద్ కు రానున్నారని అన్నారు. మాదిగలు, ఉప కులాల వారు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంఛార్జి సామ్రాట్ ప్రకాష్, సీనియర్ నాయకులు ఎనగందుల లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, మండల ఇంచార్జ్ కొలుకూరి అశోక్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పెండెల సమ్మయ్య, నాయకులు గడిపే కొమురయ్య, పొన్నాల ఫ్రాన్సిస్, కొమ్ము వెంకటేష్, వడ్లూరి తిరుపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వరూప సభను విజయవంతం చేయండి

**హుస్నాబాద్ నవంబర్ 01 (ప్రజామంటలు):** ఏబిసిడి వర్గీకరణ కోసం తలపెట్టిన విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జేపీ లత పిలుపునిచ్చారు. ఈ నెల 18న హైదరాబాదులో జరగనున్న విశ్వరూప మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు, మాదిగల ఉపకులాలకు సామాజిక న్యాయం చేకూరాలంటే వర్గీకరణ మాత్రమే ఏకైక సాధనమని అన్నారు. వర్గీకరణ కోసం మందకృష్ణన్న అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశం కోసం ఈ నెల 8న మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ హుస్నాబాద్ కు రానున్నారని అన్నారు. విశ్వరూప మహాసభలో వర్గీకరణ గురించి స్పష్టమైన నిర్ణయం వెలువడుతుందని, మాదిగలు, మాదిగ ఉప కులాల వారు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంఛార్జి సామ్రాట్ ప్రకాష్, సీనియర్ నాయకులు ఎనగందుల లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, మండల ఇంచార్జ్ కొలుకూరి అశోక్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పెండెల సమ్మయ్య, నాయకులు గడిపే కొమురయ్య, పొన్నాల ఫ్రాన్సిస్, కొమ్ము వెంకటేష్, వడ్లూరి తిరుపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



prajamantalau daily pages (02-10)_times of varha main (13-2).qxd 11/2/2023 12:59 AM Page 5



# జగిత్యాల నియోజకవర్గ స్థాయి

# దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల నవంబర్ 01 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జగిత్యాల నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, మాజీ మంత్రి రాజేశంగౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డి, జడ్పీ చేర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ.... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు రూ. 4 వేల పెన్షన్ అందిస్తున్న సర్కారు కేసీఆర్ సర్కారని, వచ్చే ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 6 వేలకు పెంచుతామని ప్రకటించిన దమ్మున్న సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం, రూ. 400కే సిలిండర్ అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టామన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వంద సీట్ల గెలుపులో దివ్యాంగులదే కీలక పాత్ర అని, ఈవిఎంలలో కారు గుర్తును పోలిన ఇతర గుర్తుల విషయంలో జాగ్రత్త వహించాలని, కారు గుర్తును గుర్తించి ఓటు వేసి డా. సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ....సేవ చేసేందుకే ఉన్నా సేవా గుణం నా రక్తంలోనే ఉంది. రాజకీయాల్లోకి రాకముందే రోటరీ క్లబ్, లయన్స్? క్లబ్, ఐఎంఏ వంటి సంస్థల ఆధ్వర్యంలో సేవలందించానని, అందరూ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెబుతారని, కాని నేను 30ఏండ్లు ప్రజలకు సేవ చేసిన తర్వాతనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. సేవా తోనే బి అర్ ఎస్ టికెట్ వచ్చినదని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే అవకాశాన్ని జగిత్యాల నియోజక వర్గ ప్రజలు అందించడం వరమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టానన్నారు. పేదలకు సేవ చేసే వారే నిజమైన సేవకులని, రైతు బంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా, దివ్యాంగులు, బీడీ, ఒంటరి మహిళలకు పింఛన్‌లు, గురుకులాలు, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల ఆత్మబంధువుగా మారాడన్నారు. దివ్యాంగులు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, నియోజక వర్గంలోని 5వేల దివ్యాంగ కుటుంబాల వారు తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చేర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ.... గత ప్రభుత్వాలు దివ్యాంగులను ఓటు బ్యాంకు గానే చూశాయని, కాని కేసీఆర్ దివ్యాగులను గుర్తించి రూ. 500 ఉన్న పెన్షన్‌ను రూ. 1500కు ఆ తర్వాత అంచెలంచెలుగా నేడు రూ. 4వేలకు పెంచి దివ్యాంగులు ఆత్మగౌరవంగా జీవించేలా చేశారన్నారు. ఇప్పటికే పెన్షన్ రూ. 4వేలు ఇస్తుంద్రు. ఇంక కాంగ్రెస్ వాల్లు ఇచ్చేదేంది అని వాసు దేవరెడ్డి అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దివ్యాంగులకు ఇప్పటికే పెన్షన్‌ను రూ. 4 వేలు అందిస్తున్నారని, రానున్న ప్రభుత్వంలో రూ. 6 వేలకు పెంచుతామని హామీ ఇస్తుంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 4వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జోడెడ్ల వలె ఉరుకు తున్నయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల బతుకులను సీఎం కేసీఆర్ మార్చారన్నారు. తల్లితండ్రులకే భారంగా మారిన నేపద్యంలో దివ్యాంగులకు పెన్షన్ పెంచి గల్లా ఎగురవేసుకుని, ఆత్మనిబ్బరంగా జీవించేలా చేశారన్నారు. సీఎం కేసీఆర్ ఇస్తున్నట్లుగా కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వడం లేదని, వెయ్యి రూపాయలకు మించి మిగతా రాష్ట్రాలు ఎందికివ్వడంలేదు, తెలంగాణ రాష్ట్రంలో ఎలా ఇస్తరో ఒక్కరు కూడా చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మవద్దని, జగిత్యాల నియోజకవర్గంలోని 20 వేల ఓట్లు కారు గుర్తుకు గుద్ది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బైర్లు కమ్మేలా డా. సంజయ్ కుమార్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ ఎస్ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు లంకదాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అజ్గర్ మహమ్మద్ ఖాన్, జిల్లా బిఆర్ఎస్ ముఖ్య సలహాదారు బండి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి శ్రీధర్, గొడిసెల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్, నాయకులు సంజీవ రావు, హరి అశోక్ కుమార్,సతీష్ రాజ్,సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్లు, ముఖ్య నాయకులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి ధర్మ సమాజ్ పార్టీతోనే సాధ్యం




**కోహెడ నవంబర్ 01 (ప్రజామంటలు):** విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి ధర్మసమాజ్ పార్టీతోనే సాధ్యమని హుస్నాబాద్ ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సదన్ మహరాజ్ తెలిపారు. కోహెడ మండల కేంద్రంలోని ప్రెస్స్ క్లబ్ మీడియా సమావేశం నిర్వహించారు. 70 ఏళ్లుగా రాజకీయ పార్టీలు అగ్రకుల మనువాద స్వాబావంతో మనిషి అవసరమైన మౌలిక అంశాలను విస్మరించయన్నారు. రాష్ట్రంలో 90% ఉన్న అణగారిన వర్గాల రాజ్యం ధర్మసమాజ్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. స్థానికత ప్రాతిపదికన జరిగిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో స్థానికేతరుల పెత్తనం ద్వారా స్తానిక బలహీనవర్గాల నాయకత్వం అణిచివేతకు గురైతున్న పరిస్థితులను తప్పుబట్టారు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామ స్థానికుడనైన తనను ఆదరించాలని ప్రజలను కోరారు. టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేయాలని నియోజకవర్గ ప్రజల్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బోయిని సదన్ మహరాజ్, నియోజక వర్గ ఎన్నికల ఇంఛార్జి తాళ్ళ నరేష్, ప్రోగ్రామ్ ఇంఛార్జి వొద్దిరాల సతీష్, అందే సాగర్, మండల నాయకులు కట్ల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన హుజురాబాద్ కోసం కాంగ్రెస్‌లో చేరాం..

### తెలంగాణ ఉద్యమాకారులు అన్నం ప్రవీణ్



**జమ్మికుంట నవంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రజల చిరకాల కాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్రం కోసం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం శక్తి వంచన లేకుండా పోరాటం చేసిన ఘనత తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులది. బిఆర్ఎస్ ప్రతీ గెలుపులో విద్యార్థుల యువకుల పాత్ర కీలకం కాని హుజురాబాద్ నియోజకవర్గం అధికార పరంగా, బిఆర్ఎస్ పార్టీని పాడి కౌశిక్ కు భాద్యతలు ఇచ్చిన తర్వాత పాడి కౌశిక్ వ్యవహారం హుజురాబాద్ ని 1948 ముందు రోజుల్లో ఉన్న అరాచక, అన్యాయ రాబందుల రాజ్యంలోకి తీసుకెల్లి హుజురాబాద్ ను అభాసు పాలు చేసి హుజురాబాద్ ఔన్నత్యాన్ని దిగజార్చుతున్న తీరుకు చింతించి హుజురాబాద్ వ్యాప్తంగా బిఆర్ఎస్‌వి, బిఆర్ఎస్‌వై నాయకులందరూ మూకుమ్మడి రాజీనామాలు చేసి కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరడం జరిగింది. అంకిత భావంతో అకుంఠిత దీక్షతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ గడపకు తిరుగుతాం, ప్రతీ గుండెను తడుతామని విద్యార్థి యువ లోకమంతా శపథం చేయడం జరిగింది. హుజురాబాద్ కాంగ్రేస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం. ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడం కోసం కార్య దీక్షతో పని చేస్తాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమాకారులు అన్నం ప్రవీణ్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు పర్లపల్లి నాగరాజు, బిఆర్ఎస్‌వై నాయకులు కారింగుల రాజేందర్, తోడేటి మధు, బుడిగే శ్రీకాంత్, పోతరాజు రాజు, బిజిగిరి శ్రీకాంత్, దీపక్, బిఆర్ఎస్‌వి నాయకులు అజయ్, గణేష్, భాను, వెంకటేష్, రాజు, ఇంగ్లే అజయ్, ఎండి అరిఫ్, మోత్కూరి రాజు, మరియు 500 మంది బిఆర్ఎస్‌వి, బిఆర్ఎస్‌వై నాయకులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవేర్నెస్ పై పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో వాక్థాన్




**సికింద్రాబాద్ నవంబర్ 01 (ప్రజామంటలు):** విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్ ఆధ్వర్యంలో బుధవారం సంజీవయ్య పార్కులో వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్ (విజిలెన్స్ ) జీఎస్ఆర్ రావు మాట్లాడుతూ..అవినీతిని నిర్మూలించాలనే అంశంపై ఉద్యోగులతో పాటు సాధారణ ప్రజలకు ప్రతి ఏడాది పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఇందు లో భాగంగా ఈ ఏడాది అవినీతి వద్దని చెప్పండి..దేశానికి కట్టుబడి ఉండండి..అనే థీమ్ తో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తి మెరుగైన దేశం కోసం అవినీతికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ఉందన్నారు. చీఫ్ జనరల్ మేనేజర్ (అసెట్ మేనేజ్ మెంట్ ) అలోక్ కుమార్ శర్మ, ఫైనాన్స్ ఆండ్ అకౌంట్ జనరల్ మేనేజర్ వెంకట ఎస్.వీ, ప్రాజెక్ట్ మేనేజర్ సంజయ్ కుమార్ గుప్తా లు మాట్లాడుతూ.... పవర్ గ్రిడ్ తన వ్యాపారంలోని అన్ని విభాగాలలో అవినీతిని నిర్మూలించడానికి, దేశాభివృద్ధికి పాటుపడడానికి కట్టుబడి ఉందన్నారు. 30 అక్టోబర్ నుంచి 5 నవంబర్ వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం నాటి వాక్ థాన్ లో పవర్ గ్రిడ్ ఉద్యోగ సిబ్బంది, వారి ఫ్యామిలీ మెంబర్స్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

### జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్




**జమ్మికుంట నవంబర్ 01 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,పాడి. కౌశిక్ రెడ్డి ప్రజా ఆశీర్వాద సభ రేపు మధ్యాహ్నం మూడు గంటలకు జగ్గయ్యపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా పెద్దపల్లి ,మాచనపల్లి కూడా అదే విధంగా నిర్వహించడం జరుగుతుంది. ఒక్క ప్రకటన వార తెలిపారు. డాక్టర్. శీరామ్ శ్యామ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ హాజరయ్యారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి ప్రజల మద్దతు ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి ఇనగాల పెద్దిరెడ్డి హాజరవుతాని వారు గుర్తు చేశారు. మూడు గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అధ్యక్షులు మాదిరెడ్డి వెంకటరెడ్డి, గంద్రపల్లి సర్పంచ్ బల్మూరి సమ్మరావు, తనుగుల వసంత రామస్వామి, సైదాబాద్ సర్పంచ్ శైలజ రాజారం శాయంపేట సర్పంచ్ భద్రయ్య, శంభుని పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రాచపల్లి సదయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలో రూ. 2,95,000 పట్టుకున్న ఎస్.ఐ. ఉమాసాగర్






**ఇబ్రహీంపట్నం నవంబర్ 01 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బడ లింగాపూర్ గండి హనుమాన్ అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా కమ్మర్పల్లి నుండి మెట్పల్లి వెళ్తున్న ఒక మోటార్ సైకిల్‌లో 1,50,000 మరియు మహారాష్ట్ర అమరావతి నుండి కరీంనగర్ వెళ్తున్న ఒక కారులో 1,45,000 మొత్తం 2 లక్షల 95 వేల రూపాయలను సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగినది ఎస్.ఐ. ఉమ సాగర్ తెలిపారు.

## బైక్ ఢీకొన్న ట్రావెల్స్ బస్సు వ్యక్తి దుర్మరణం



**కోరుట్ల నవంబర్ 01 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట వద్ద జాతీయ రహదారిపై ఓ ప్రైవేటు ట్రావెల్స్ బైకు ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో సదర్ బైకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల నుంచి కోరుట్ల వైపు బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టింది. బైకర్ మోహన్ రావు పేటకు చెందిన తుపాకుల చిన్న నరసయ్యగా గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

## జగిత్యాల నియోజకవర్గంలో బిజెపిలోకి కొనసాగుతున్న వలసలు




**జగిత్యాల నవంబర్ 01 (ప్రజామంటలు):** భారత ప్రధాని నరేంద్ర మోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుదవారం జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు నలువాల తిరుపతి ఆధ్వర్యంలో, సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి వార్డ్ మెంబర్ దువాక నరసయ్య మరియు 50 మంది యువకులు పార్టీ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్,బస నాగేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టినేని రమేష్, మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రాజిరెడ్డి, బూత్ అధ్యక్షులు వంగ మధుకర్, బిజేవైఎం ఉపాధ్యక్షులు బొడ్డు మహేష్, మాదాసు శేఖర్, ఆరె రాకేష్, గూడ రాజిరెడ్డి, లక్క రాజిరెడ్డి, పడిగేల జనార్దన్ రెడ్డి, ఆరె సతేన్న, గడ్డమీది రాజన్న, జంగ రాజు, గొల్లపెల్లి భూమయ్య, అడగట్ల జలెందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికై న్యాయవాదుల వేదిక అధ్యక్షులుగా మహేందర్





**జగిత్యాల నవంబర్ 01 (ప్రజామంటలు):** సామాజిక న్యాయం కోసం న్యాయ వాదుల వేదిక అధ్యక్ష, కార్యదర్శులుగా వడ్లకొండ మహేందర్, అల్లె పురుషోత్తం ఎన్నికయ్యారు. బుధవారం న్యాయవాదుల ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన సమావేశంలో ప్రజల అవసరాలు, ఉచిత న్యాయ సలహాలు వంటి అంశాలపై న్యాయవాదుల్లో చర్చ జరిగిందన్నారు. ఇదే సమయంలో ఒక కార్యవర్గం ఏర్పాటుకు ప్రతిపాదన రాగా ఇందులో "సామాజిక న్యాయనికై న్యాయవాదుల వేదిక" పేరిట ఏర్పాటు కాగా ఇందులో అధ్యక్షులుగా వడ్లకొండ మహేందర్, ప్రధాన కార్యదర్శిగా అల్లే పురుషోత్తం లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి నక్కల సంజీవరెడ్డి తెలిపారు. మిగతా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా రాగం రమేష్, నిర్వహణ కార్యదర్శిగా తిట్ల అరుణ్, కోశాధికారిగా గణేష్, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక కరుణాకర్, గుగ్గిళ్ల రాజేందర్, భూస విశ్వదత్తు, దులూరి సాయి, మధులను ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ వేదిక ఏర్పాటు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

prajamantalau daily pages (02-10)_times of varha main (13-2).qxd 11/2/2023 12:59 AM Page 6



# మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

**జనగామ నవంబర్ 01 (ప్రజామంటలు):** మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం కాంగ్రెస్ ను గెలిపించాలని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. జనగామ మండలం పెంబర్తి గ్రామంలో దుర్గమ్మ తల్లికి పూజలు నిర్వహించిన అనంతరం పెంబర్తి గ్రామంలో ఎల్లంల గ్రామంలో సిద్దెంకి, పెద్దరాంచర్ల గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రచారం చేశారు. పెంబర్తి గ్రామంలో వివిధ పార్టీల నుంచి 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. బి.ఆర్.ఎస్. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఆరోపించారు పల్లా కబ్జా కొరు అని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి ఓటు వేసి మన పిల్లల భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు తెలిపారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని టిఆర్ఎస్ వాళ్ళు ప్రజలను భయభ్రాంతులను గురి చేయడానికి మీ పెన్షన్లు పోతాయి రైతుబంధు రాదు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని అలాగే అమలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి ,సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, లింగాల నర్సిరెడ్డి, వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జనగామ, మండల సీనియర్ నాయకులు సర్యల నర్సింగరావు, సిద్దెంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,సెల్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్క శ్రీనివాస్ సిద్దెంకి గ్రామ ఉప సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, పారుపెల్లి ప్రభాకర్ రెడ్డి జనగామ మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు సిద్ధులు బాలమైశాయ్య జనగామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి రేపాల చౌడరం ఎంపీటీసీ సలెంద్ర శ్రీనివాస్, గదెపాక మహేందర్,



కోటేశ్వరరావు గొలుసుల దుర్గేష్ అంబాల శ్రీనివాస్ సంకటి యాదగిరి గొలుసుల దుర్గచలం యం.డి సర్వర్ సిద్దెంకి గ్రామ నాయకులు గాజుల రాజు యాదవ్, గట్టు సాంబయ్య, ముత్యాల నరేష్, జెన్నే రామ్, సుంకరి చంద్రరెడ్డి, కడారు ఉప్పలయ్య గాజుల మల్లయ్య జంగ బుచ్చి రెడ్డి, డి. రామ్ యాదవ్, అంబాల సంపత్, ఆత్మకూరు స్వామి, బుర్రి ఎల్లయ్య బక్కిలింగం గండికోట మహేష్ బండ ప్రభాకర్ నాంపెల్లి అశోక్ బుర్రి కరుణాకర్ యసారపు పరుశురాములు పెద్దరాంచర్ల గ్రామ నాయకులు యం.డి రహీమ్ కిష్టయ్య శ్యామ్, ఉడతల నరేష్,పల్లె సురేష్, బుర్ర రాజశేఖర్, రఘుపతి, పల్లె వెంకటేష్, బత్తిని ఇంద్రసేన, బండ విజయ్ ఎల్లంల సోషల్ మీడియా కన్వీనర్ సంపత్, జనగామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబట్ పల్లికి రేపు రాహుల్ గాంధీ రాక



**మహాదేవపూర్ నవంబర్ 01 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో నిర్వహించనున్న మహిళా సాధికారిత కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేయడంతో పాటు మహిళలను సమీకరించే పనిలో నిమగ్నం అయ్యారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అంబట్ పల్లికి చేరుకొని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు ఉదయం 7:30 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే మహిళా అభ్యున్నతి సాధ్యం

### సనత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి డా. కోట నీలిమ



**సనత్ నగర్ నవంబర్ 01 (ప్రజామంటలు):** మహిళా అభ్యున్నతి అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని సనత్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. బన్సీలాల్ పేట డివిజన్ లో మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమా మాట్లాడుతూ.... మహిళలను అన్ని రంగాల్లో కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే మహిళలకు అన్ని సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. గృహలక్ష్మి పథకం ప్రత్యేకంగా ఆడపడుచుల కోసం తయారు చేశామని అన్నారు. మహిళలకు గౌరవం గుర్తింపు లభించాలంటే తమతోనే సాధ్యమవుతుందని ఒక మహిళగా తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## జగిత్యాల నియోజకవర్గం బిఆర్ఎస్‌లో చేరిన న్యాయవాదులు



**జగిత్యాల నవంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్. రమణల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన సీనియర్ న్యాయవాది ఎర్ర నరసయ్య, పులి శెట్టి శ్రీనివాస్, పాండురంగ విట్టల్ శశిధర్, అనుమల్ల భుజంగం పార్టీలో చేరిన న్యాయవాదులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, సీనియర్ న్యాయవాదులు పోతంశెట్టి సతీష్ రాజ్, శ్రీపాల్ రెడ్డి, భూసారపు శ్రీనివాస్ గౌడ్, చీటీ రామకృష్ణారావు, రామిడి జగన్, చింత శ్రీనివాస్, నాయకులు తొలి ప్రేమ శ్రీనివాస్, బిక్షపతి, కిషోర్, మహేష్, దామోదర్, నాగుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు వరుస షాకులు

### సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి రాజీనామా



**జమ్మికుంట నవంబర్ 01 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. ఉద్యమకారులను పట్టించుకోవడంలేదన్న నెపంతో టిఆర్ఎస్ కు భారీ నష్టం జరుగుతున్నది. తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేనటువంటి వ్యక్తికి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి ప్రోత్సహించడంతో ఉద్యమ నాయకులకు పట్టింపు లేదన్న కారణంగా రాజీనామాల పర్వం కొనసాగుతున్నది. మాజీ మార్కెట్ చైర్మన్ సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి బుధవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ లేఖను ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు పంపించాడు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపాడు. కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి నచ్చక రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఇలానే కొనసాగినట్లయితే టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ నాయకులనే వారే మిగిలే పరిస్థితి అవుపడట్లేదు. తద్వారా హుజురాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ కు భారీ నష్టం చేకూరే అవకాశాలు ఉన్నట్లుగా రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

## పెంబర్తి విశ్వకర్మ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అయిలా వేదాంతచారి, సోమనర్సింహచారి



**జనగామ నవంబర్ 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పెంబర్తి విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ుగా అయిలా వేదాంతచారి, అయిలా సోమనర్సింహచారి నియమించ బడ్డారు. పెంబర్తిలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా అయిలా సోమ బ్రహ్మచారి, అధ్యక్షులుగా అయిలా వేదాంతచారి, ఉపాధ్యక్షులుగా అనంతోజు బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా అయిలా సోమ నరసింహ చారి, సహాయ కార్యదర్శిగా రంగు నరసింహ చారి, కోశాధికారిగా పోలోజు ఆనంద్ చారి, కార్యవర్గ సభ్యులుగా అయిలా కృష్ణమాచారి, కూరోజు రాజు,మల్యాల వేణు, తంగళ్ళపల్లి కాళిదాస్, కాలూరి వీరన్న, మహేశ్వరం సంతోష్ చారి,పోలోజు జహంగీర్ చారి,ఎన్నికైనారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు బాధ్యతలు చేపడుతుంది. ఈ సందర్భంగా ఈనెల 5వ తేదీన హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్ర విశ్వకర్మ మహాసభకు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నారోజు రామేశ్వర చారి, రంగు లక్ష్మణ చారి, అయిలా కీర్తన చారి, తంగళ్ళపల్లి నాగభూషణం, కుల సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు బాలికలకు కరాటే అవసరం

### స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ

**జనగామ నవంబర్ 01 (ప్రజామంటలు):** కరాటే లాంటి విద్యలు బాలికల ఆత్మరక్షణకు అవసరమని లింగాల ఘనపురం కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ అన్నారు. లింగాల ఘనపురం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కరాటే శిక్షణ తరగతులను ఎస్ఓ అన్నపూర్ణ ఆధ్వర్యంలో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ.... బాలికలకు అత్మరక్షణ కోసం రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరిట కరాటే శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని విద్యార్థినులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు నెలల పాటు ఈ శిక్షణ తరగతులు కొనసాగుతాయని తెలిపారు. బాలికలకు శరీర దృఢత్వంతోపాటు ఆరోగ్యంగా ఉండటానికి ఆత్మరక్షణ విద్యలు దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి విజయలక్ష్మీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## 'పల్లా' ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభించిన ధర్మపురి శ్రీనివాస్



**జనగామ నవంబర్ 01 (ప్రజామంటలు):** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు పొన్నాల కార్యాలయంలో జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ జండా ఊపి ప్రారంబించారు. ఈకాషర్యక్రమంలో వకులభరణం నర్సయ్య పంతులు, బూరిగే గురువయ్య గౌడ్, నాగమళ్ళ శ్రీనివాస్, సర్పంచ్ బుర్ర శ్రీను గౌడ్, ఎండీ మాజీద్, కుర్రపాటి మధు, సుల్తాన్ గోవింద్ రెడ్డి, సౌడ మహేష్, లక్ష్మణ్, ఎండీ ఫయాజ్, మదురి రాజు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఇంగ్లీష్ కవుల సమ్మేళనం

### "మనుషత్వం" ఇంగ్లీష్ పుస్తకం ఆవిష్కరణలో "మల్టి లింగ్వల్ పోయెట్" రేణుకుంట్ల మురళి



**జనగామ నవంబరు 01 (ప్రజామంటలు):** చారిత్రాత్మక నగరమైన హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ ఆంగ్ల కవుల సమ్మేళనం ది ఫర్టైల్ బ్రేన్స్ ఇంగ్లీష్ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఫర్టైల్ బ్రేన్స్ అధినేత ప్రముఖ ఇంగ్లీష్ కవి ప్రసన్న కెకుమార్ అధ్యక్షతన వాయుపురి రిక్రియేషన్ హాల్,సైనిక్ పురిలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ నలు మూలల నుండి పలువురు ప్రముఖులు కవులు, రచయితలు హాజరై వారు వివిధ అంశాలపై రాసిన కవితలను ఆలపించారు. "సాంగ్స్ ఆఫ్ హ్యూమనిటీ" "వి రైజ్ వెన్ వి లిఫ్ట్ అదర్స్" పుస్తకాలను ప్రముఖ ఇంగ్లీష్ కవులు, రచయితలు డాక్టర్ రూపాలి సర్కార్ గౌర్, ప్రసన్న కెకుమార్ రచించగా, ముందు మాటలు సుదర్శన్ చెర్రీ, మనటిట అచిన్ సన్,రిచర్డ్ స్పిసక్,శిల్ప ఏ షా రాయగా కవర్ డిజైన్ ప్రముఖ కవి టోని ట్యాంగ్ చేయగా ఆథర్ ప్రెస్, న్యూ ఢిల్లీ పబ్లిషర్స్ ముద్రణ చేశారు. ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మోలి జోషప్, విశిష్ట అతథిగా బ్రిగేడ్ ప్రణధర్ గౌర్ విఎస్ ఎం పి.హెచ్.డి., కుమారి శ్యామల కన్న, మల్లికార్జున్ హిరోషిమా పై అమానుషత్వ దాడి,ఆర్ ఎం ప్రభులింగ శాస్త్రి, రేణుకుంట్ల మురళి, దుర్గాచారి, డాక్టర్ పద్మిని, గోర్తి తదితరులు ప్రేమ అనురాగం, స్నేహం, ఆధ్యాత్మిక, నైతిక విలువలను గురించి కవితాలాపన చేశారు.

**జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో రేసు యాదమ్మ అనారోగ్యం తో మరణించగా అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున కర్ర సహాయం చేసినట్లు పౌండేషన్ వ్యవస్థాపకులు శాగ దేవరాజు తెలిపారు. దీంతో 114వ అంత్యక్రియలకు కర్ర సహాయం.**



## ఆయుర్వేదంతో ఆరోగ్యం: డాక్టర్ వర్ధిని




**సికింద్రాబాద్ నవంబర్ 01 ( ప్రజామంటలు):** ప్రాచీన ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు ఆయుర్వేద చిట్కాలను, మందులను వాడితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరి చేరవని బీ.ఏ.ఎమ్.ఎస్. డాక్టర్ వర్ధిని అన్నారు. అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం ( నవంబర్ 10 ) ను పురస్కరించుకొని బుధవారం బౌద్ధనగర్ లోని శ్రీబాలాజీ హైస్కూల్ లో ఆయుర్వేదం ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీరం ఆరోగ్యంగా ఉంటేనే ఏదేని పనిచేయగలుగుతామని, అందుకు మన నిత్య జీవిత అలవాట్లు ఎంతో తోడ్పాడుతాయన్నారు. ఉదయం లేవగానే గోరు వెచ్చటి నీరు తాగాలని, సూర్యకిరణాలు పడకముందే కాలకృత్యాలు తీర్చుకోవాలన్నారు. నడక, పరిగెత్తడం, సూర్య నమస్కారాలు, వ్యాయామం లాంటివి చేస్తే శరీరం , మనసు దృడంగా మారి బుద్ధి బలం పెరుగుతుందన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థి దశ లోనే వీటిని అలవాటుగా చేసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో శ్రీబాలాజీ హైస్కూల్ కరస్పాండెంట్ సుదేశ్ , ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్, రిటైర్డ్ టీచర్ జయరాజ్ ఆర్య, స్కూల్ టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ఎన్నికల విభాగం సిబ్బందితో సమన్వయ సమావేశం



**జనగామ నవంబర్ 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయ ఎన్నికల విభాగం సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ శాసనసభ ఎన్నికలు-2023 నిర్వహణ నేపథ్యంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి విభాగాల వారీగా సిబ్బందిని నియమించడం జరిగిందని వారికి కేటాయించిన పనులు, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలతో సమన్వయ పరుస్తూ రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు సిబ్బంది సాధారణ సెలవులు పెట్టకూడదన్నారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూములు, సర్వే లైన్స్ సిస్టం, మీడియా సెంటర్, ఎన్నికల విభాగం హెల్ప్ లైన్ సెంటర్, నిత్యం పనిచేస్తు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, ఎన్నికల విభాగం తాసిల్దార్ శ్రీనివాస్ సూపర్డెంట్లు తదితరులు ఉన్నారు. అనంతరం జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) లను భద్రపరిచే ప్రదేశాలను సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు.

## తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు సస్పెండ్

**జగిత్యాల నవంబర్ 01 (ప్రజామంటలు):** జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు సురేష్ నాయక్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ బాషా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఏ పార్టీకి పక్షపాతంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొన వద్దని తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్య కార్యదర్శి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, జిల్లాలో పనిచేస్తున్న కళాకారుడు సురేష్ నాయక్ ఎన్నికల కమీషన్ ఆదేశాలను ఉల్లంఘించి అక్టోబర్ 28న ఖానాపూర్ నియోజక వర్గం ఉట్నూర్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచారసభలో పాల్గొని ప్రచారం నిర్వహించినందున అతనిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

prajamantalau daily pages (02-10)_times of varha main (13-2).qxd 11/2/2023 12:59 AM Page 7



## గాంధీ ఆసుపత్రిలో గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ నవంబర్ 01 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి ఆవరణలో రెండు రోజుల క్రితం మరో గుర్తు తెలియని వ్యక్తి ( 65) డెడ్ బాడీ లభ్యమైనట్లు చిలకలగూడ ఏఎస్ఐ రామేశ్వర్ తెలిపారు. ఆసుపత్రి ఓపీ బ్లాక్ వద్ద పడి ఉన్న ఓ గుర్తు తెలియని డెడ్ బాడీని చూసిన సెక్యూరిటీ గార్డులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు చేరుకొని, శవాన్ని గాంధీ మార్చురీకి తరలించి, దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు తమను సంప్రదించాలని ఏఎస్ఐ రామేశ్వర్ విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలంగా ఇక్కడే బిక్షాటన చేసుకుంటున్న వారు అనారోగ్యంతో ఇలా చనిపోవడం ఇటీవల కాలంలో సాధారణంగా మారింది.

## ప్రముఖ నటి మృతి

### మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం





మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ టీవీ నటి డాక్టర్ ప్రియ గుండెపోటుతో మరణించింది. 35 ఏళ్ల ప్రియ ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భిణి. అక్టోబర్ 31న రెగ్యులర్ ప్రెగ్నెన్సీ చెకప్ కోసం ఆసుపత్రికి వెళ్లిన ప్రియ ఉన్నట్టుండి అక్కడ ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు విడిచింది. దీంతో వైద్యులు వెంటనే ఆమెకు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. శిశువును ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు ప్రియ మృతికి సంతాపం తెలుపుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కాగా, మలయాళ టీవీ పరిశ్రమలో పాపులర్ నటులలో డాక్టర్ ప్రియ ఒకరు. 'కరుతముత్తు' పాపులర్ షోతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వివాహమైన తర్వాత ఆమె నటనకు విరామం తీసుకుంది. ప్రియ వృత్తిరీత్యా డాక్టర్ కూడా. తిరువనంతపురంలోని పీఆర్ఎస్ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తోంది. కాగా, సోమవారం కూడా మలయాళ ప్రముఖ నటి ఒకరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 35 ఏళ్ల రెంజూష మీనన్ బలవన్మరణానికి పాల్పడింది. తిరునంత పురంలోని తన ఫ్లాట్‌లో విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి





### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

(రామకిష్టయ్య సంగనభట్ల)

**ధర్మపురి నవంబర్ 01 (ప్రజా మంటలు) :** కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం. ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

### సంకట హర చతుర్థి ప్రత్యేకత

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

ఆశ్వయుజ కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి " సంకటహర చతుర్థి" ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీని వాస్, వేదపండితులు ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్, అర్చకులు విశ్వనాథం, సాయికుమార్ రెనవేషన్ కమిటి సభ్యులు, సూపరింటెం డెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

(రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి నవంబర్ 01 (ప్రజా మంటలు) :** ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల ప్రాధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం ఐడిఒసి లోని సమావేశ మందిరంలో మాడల్ కోడ్, సహాయ ఖర్చుల టీమ్ లకు శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ, పభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు ఎన్నికల కమీషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని, నిర్ణీత సమయానికి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఆయా టీమ్ లకు పలుమార్లు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ తరగతుల సమయంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక టీమ్ అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ అంశాన్ని వీడియో గ్రఫీ చేయాలని, నగదు, మద్యం రవాణా జరుగుతున్న దృష్ట్యా బార్డర్ చెక్ పోస్టుల వద్ద వాహనాల కదలికలను పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అన్నారు. అనధికారికంగా 50 వేల నగదు కన్న ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని, ఆధారాలు లేని నగదు10 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఇన్ కంటాక్స్ అధికారులకు తెలియజేయాలన్నారు. తనిఖీల్లో భాగంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలన్నారు. నిఘాను పటిష్టపరచాలని తెలిపారు. సి విజిల్ యాప్ ను ప్రతీ ఒక్కరు డౌన్ లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షలు మించకూడదని, ఎక్కువ ఖర్చు అయిన యెడల డిస్ క్వాలిఫై అవుతారని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎక్స్పెండిచర్ టీమ్ లు మూడు సార్లు తనిఖీ చేయాలని తెలిపారు. ప్రతీ అభ్యర్థికి షాడో రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖర్చు చేసే మెటీరియల్ కు సంబంధించి ప్రతీ ఒక్క ఐటం కు రేటు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫిక్స్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, సోషల్ మీడియా, లోకల్ ఛానల్ వంటి వాటిలో ప్రచారం, ప్రింటింగ్ నిర్వహించే ముందు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని తెలిపారు. వివిధ పార్టీల వారు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని, వాటిపై ప్రింటర్, పబ్లిషర్, ప్రతుల సంఖ్య వంటివి ప్రచురించడం లేదని దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిట్ అధికారిణి స్వప్న మాట్లాడుతూ, నివేదికలు సక్రమంగా ప్రతీ టీమ్ నిర్వహించే విధంగా చూడాలని, రోజువారీ ఖర్చుల నివేదికలు క్రోడీకరించి పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమీషన్ కు సమర్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, మాస్టర్ శిక్షకులు తిరుపతి, సుధీర్, డిప్యూటీ సిఈఓ రఘువరన్, జిల్లా ఆడిట్ అధికారిణి సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, వివిధ టీమ్ ల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాల సమర్పణపై అవగాహన అవసరం

### జగిత్యాల అడిషనల్ కలెక్టర్ దివాకర

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి నవంబర్ 01 (ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30 న జరిగే ఎన్నికలకు దాఖలు చేసే నామినేషన్, దాని వెంట అభ్యర్థులు జతపరచవలసిన డాక్యుమెంట్లపై అభ్యర్థులకు అవగాహన అవసరమని జగిత్యాల అడిషనల్ కలెక్టర్ దివాకర అన్నారు. శాసనసభకు నామినేషన్ వేసేందుకు ఫారం 28. ఉచితంగా సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇవ్వబడునని, ఒక అభ్యర్థి (4) నామినేషన్ల వరకు వేయవచ్చునని, రెండు ఫోటోలు. ఒకటి నామినేషన్ పేపర్ పై మరియు ఒకటి ఫారం 26 (అఫిడవిట్) పై అంటించుటకు అవసరమన్నారు. డిపాజిట్ మొత్తం రూ.10,000/-లు, షెడ్యూల్ కులము / షెడ్యూల్ తెగలకు సంబంధించిన వారికి రూ.5,000/- లు, షెడ్యూలు కులము / షెడ్యూలు తెగల వారు తప్పనిసరిగా కుల ధృవీకరణ పత్రము సమర్పించాలన్నారు. గుర్తింపు పొందిన జాతీయ / రాష్ట్ర రాజకీయ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ అదే నియోజకవర్గములోని ఓటరుగా నమోదైన ఒక్కరే ప్రతిపాదించవచ్చునని (28 లోని పార్ట్-1), పోటీ చేసేందుకు నామినేషన్ వేసి ఇతరులు అనగా రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల వారు, మరియు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను అదే నియోజకవర్గములోని (10) మంది ఓటర్లు ప్రతిపాదించవలసి ఉంటుంది (2దీ లోని పార్ట్-11,ఇతరులు అనగా రిజిష్టర్ / గుర్తింపు పొందని మరియు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ పత్రంలోని (ఫారం-2%దీ% పార్ట్ 111 లోని (జ) కాలం ఎదురుగా కేటాయించవలసిన గుర్తులను (%జుజ%) పంపిన ఫ్రీ సింబల్స్ నుండి) మూడింటిని ప్రాధాన్యతా క్రమంలో వ్రాయవలసి ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థి పోటీ చేసి నియోజకవర్గము ఓటరు కానట్లయితే, అతడు ఓటరుగా నమోదైన నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నుండి ఓటరు జాబితా సర్టిఫైడ్ ప్రతిని తీసుకువచ్చి నామినేషన్ వెంట సమర్పించాలన్నారు. నామినేషన్ పత్రంలో అభ్యర్థి తనపై గల క్రిమినల్ కేసుల వివరములను పార్ట్-లో తప్పనిసరిగా పేర్కొనాలన్నారు.విద్యుత్ కు సంబంధించి, మున్సిపాలిటి / గ్రామ పంచాయితీ నుండి నీటికి సంబంధించి, ప్రభుత్వము కేటాయించిన వసతి గృహము (క్వార్టర్) లో ఉన్నట్లయితే గత (10) సంవత్సరముల నుండి ఎలాంటి బకాయిలు లేనట్లు ధృవీకరణ పత్రములు సమర్పించాలనన్నారు. తెలుగులో మీ పేరు బ్యాలెట్ పేపర్లో ఏ విధంగా ముద్రించవలెనో కూడా పేపర్ మీద వ్రాసి ఇవ్వవలెనన్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో ప్రముఖ నటులు

### ఒకే వేదికలో కమల్‌హాసన్ , మోహన్‌లాల్ , మమ్ముట్టి



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటారు కమల్‌హాసన్ , మోహన్‌లాల్ , మమ్ముట్టి . తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండటమే కాదు.. పాన్ ఇండియా ఇమేజ్ విషయంలో ఒకరికొకరు పోటీ పడుతుంటారు. తమ విలక్షణ నటనతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న ఈ ముగ్గురు హీరోలో ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది. అభిమానులకు చూసేందుకు కనువిందుగా ఉ ంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడలాంటి స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ ముగ్గురు వైట్ అండ్ వైట్ చొక్కా, పంచెకట్టులో సందడి చేయడం విశేషం. ఇంతకీ వీరంతా ఒక్క చోట చేరడం వెనుక స్పెషలేంటనుకుంటున్నారా..? కేరళ ప్రభుత్వం నిర్వహించే అతిపెద్ద వేడుక కేరళీయం 2023 లో స్టార్ హీరోలంతా ఇలా మెరిశారు. నవంబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు తిరువనంతపురంలో జరగనున్న ఈ వేడుకలో కేరళ పురోగతి, విజయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి అందించడం లక్ష్యంగా సెమినార్లు, కార్యకలాపాలు, ప్రదర్శనలు, ఉత్సవాలు నిర్వహించనున్నారు. శోభన, మంజువారియర్‌తోపాటు పలువురు పారిశ్రామిక వేత్తలు, దౌత్యవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAG-TIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com